# శ్రీరామనవమి ఏర్పాట్లపై ఈ నెల 28న మాక్‌డ్రిల్



8లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 31

సహర్
ఉ॥ 04 : 51



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 26, మార్చి 2023 | 16 పేజీలు





# గుట్టు రట్టు సరే..

వేల్పుల గుట్ట ఆక్రమణపై విచారణకు విచ్చేసిన అదనపు కలెక్టర్

విచారణ అధికారిణి ఆర్డీవోను మార్చిన కలెక్టర్

విచారణ జాప్యంకు కారణం ఆ అధికారిణియే..

- ఆలస్యంగా అయినా సర్వేయర్ నాగరాజుపై చర్యలు ఉంటాయా.?

కొత్తగూడెం, మార్చి 25 – ప్రభాతవార్త: పాల్వంచ మండలంలోని పాండురంగాపురం రెవెన్యూ గ్రామం ప్రభుత్వ సర్వే నంబర్ 126/1 ఎకో సెన్సిటీవ్ జోన్ పరిధిలో ఉన్న వేల్పుల గుట్టను తవ్వేశారు. అక్రమ గ్రావెల్ తోలకం సర్వేయర్ నాగరాజు తప్పుడు లోకేషన్ మూలంగా అక్రమంగా జరిగిందని, 2020వ సంవత్సరం నుంచి జిల్లా కలెక్టర్, సీసీఎల్‌ఏ, స్థానిక తహసీల్దార్ వరకు వరుసగా ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. గతంలో కొత్తగూడెం రెవెన్యూ డివిజన్



16లో..



వరద సహాయక నిధుల్లోనూ మాయ మాటలే

అభివృద్ధి చేయమని అడిగితే.. గన్‌మెన్‌లను తొలగిస్తారా ..?

నా నిర్ణయం చెప్పే సమయం దగ్గర పడింది

భద్రాద్రిలో డా.తెల్లం గెలుపు ఖాయం

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# వంద కోట్లు కాదు.. వంద రూపాయలైనా హుండీలో వేశావా

రాముడిని కూడా మాయ చేసిన ఘనత మీది

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాద్రి రాముడిని కూడా మాయ చేసిన ఘనత మీదే అని సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దేవాలయ అభివృద్ధి కోసమని వంద కోట్లు కేటాయించారు గానీ వంద రూపాయలు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. ఏ పార్టీలో పనిచేసినా .. ఏ జెండా నీడన ఉన్నా ఎజెండా మాత్రం భారత రాష్ట్ర సమితిని గద్దె దింపడమేనని మాజీ ఎంపీ పొంగులేటి అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని జూనియర్ కళాశాల మైదానంలో

2లో...



2 లో..

# దొంగ నోట్ల.. కలకలం

సుజాతనగర్, మార్చి 25 – ప్రభాతవార్త: మండలంలోని సీతంపేట బంజర గ్రామంలో దొంగనోట్ల కలకలం సృష్టించింది. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... సుజాతనగర్ మండలం సీతంపేట బంజర గ్రామానికి చెందిన బానోత్ శ్రీను ఆటో తోలుతూ జీవనం సాగిస్తున్నాడు. శ్రీను తన గ్రామానికి ఆనుకొని ఉన్న ఫారెస్టు భూమిలో రంగురాళ్ల ఏరేందుకు వెళ్లేవాడు. ఈ క్రమంలో సత్తుపల్లికి చెందిన కర్ర వ్యాపారి రెడ్డి అనే వ్యక్తితో ఐదు సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడింది. ఆ వ్యక్తి ఫారెస్టు భూమిలో దొంగచాటుగా కర్ర నరికేందుకు వస్తు ఉండేవాడు. శ్రీను తన కూతురు వివాహం చేసేందుకు రూ.7.50 లక్షలు పోగు చేశాడు. తన కుతురు వివాహం చేసేందుకు బంగారం చేయించేందుకు డబ్బులు దాచాను అని రెడ్డితో చెప్పడంతో తనకు

లబోదిబోమంటున్న బాధితుడు

పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం

## అభివృద్ధిలో మావి మాటలు తక్కువ చేతలెక్కువ



8లో...

-కేసీఆర్ పై విమర్శలు చేసేవారు ఆత్మ విమర్శచేసుకోవాలి : పువ్వాడ

-బ్రిటీష్ పాలనకంటే ఘోరంగా మోడి పాలన : నామా

-అభివృద్ధి పనుల ప్రచారంతో ప్రజల్లోకి వెళ్దాం : తాతామధు

## కమ్యూనిస్టులపై కందాళ వ్యాఖ్యలు సరికాదు



8లో...

నున్నా నాగేశ్వర్‌రావు

ఖమ్మం,ప్రభాతవార్త : శనివారం నాడు చర్చి పాస్టర్లతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాలేరు శాసన సభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి కమ్యూనిస్టులపై చేసిన వ్యాఖ్యలు సరికాదని సీపీఎం ఖమ్మం

16లో...



## కమ్యూనిస్టులకు ఓట్లు వేసే రోజులు పోయాయి

- కందాళ ఉపేందర్‌రెడ్డి
- పాలేరులో నేనే పోటీ చేస్తా
- పాలేరు నియోజకవర్గ ప్రజల దీవెనలు నాకే ఉంటాయి
- బీఆర్ఎస్‌తో పోటీకి ఎవరు లేరు.. వార్ వన్‌సైడే

**స్కూటీపై వెళుతున్న దంపతులను ఢీకొట్టిన లారీ**

అక్కడిక్కడమే ఇద్దరు మృతి

2లో...

## గుట్టురట్టు సరే...

(మొదటి పేజీ తరువాయి..)

అధికారిణి స్వర్ణలతను విచారణ అధికారిగా నియమించారు. అయితే గతంలో సదరు సర్వేయర్ నాగరాజుకు షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు తెలుస్తోంది. కానీ ఏడాది తర్వాత పాండురంగాపురంలో 126 సర్వే నంబర్ మొత్తం కొలిస్తే కానీ తేల్చలేమని అక్రమార్కులకు సహకారం అందించారు. దీంతో మరోమారు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు మాలోత్ లీలా ఫిర్యాదు ఇవ్వడంతో విచారణ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు శనివారం నాడు వేల్పుల గుట్టని సందర్శించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ రంగాప్రసాద్, మైనింగ్‌శాఖ నుంచి జైల్‌సింగ్, నిరంజన్, జిల్లా సర్వేయర్ కుసుమకుమారి, కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి గన్యా నాయక్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భద్రు తదితరులు పాల్గొన్నారు.

**- అసలే జరిగింది...**

డిసెంబర్ 2020న చిట్యాల రవీందర్ రెడ్డి (సర్వే నంబర్ 126/83) అనే వ్యక్తి మట్టి తోలకం కోసం రెవెన్యూ అధికారులను సంప్రదించగా ఒకే రోజులో నిరభ్యంతర సర్టిఫికెట్ జారీ చేశారు. దాంతో 60 రోజులు 60 వేల మెట్రిక్ టన్నుల మట్టితోలకానికి మైనింగ్ శాఖ నుంచి అనుమతి లభించింది. ఈ మట్టిని కేటీపీఎస్ బూడిద చెరువు కోసం ఎస్ఎల్ఈసీ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు అనే సంస్థ మట్టి తోలకం చేపట్టింది. గుట్టని తవ్వడం మొదలుపెట్టడం 2019లో నాగరాజు ఇచ్చిన లొకేషన్ మ్యాప్ చూసి ఇది అక్రమమని గ్రహించి ఆధారాలతో సహా వరుసగా మాలోత్ లీలా, స్థానికులు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. యదార్ధంగా అనుమతి ఒక చోటా పొంది, మరొక చోటా మట్టి తోలకం చేపట్టడంతో గుట్ట మాయం అయింది. స్పందించిన కలెక్టర్ విచారణ అధికారిణిగా స్వర్ణలత కొత్తగూడెం ఆర్డీవోను నియమించారు. కానీ తాను కూడా అక్రమార్కులకు అండగా ఉంటూ బాధితులకు న్యాయం చేయకపోవడంతో మరలా విచారణ అధికారిగా కొత్తగూడెం అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లును నియమించారు. ఇందులో భాగంగా విచారణ చేపట్టారు.

**- లొకేషన్ మార్చిన సర్వేయర్ నాగరాజు....**

సర్వే నంబర్ 126/83 ఖాస్రా, అడంగల్ పహాణీ, రెవెన్యూ రికార్డులో తోట రామయ్య పట్టాదారునిగా, కొద్దేటి పాపయ్య అనుభవదారునిగా బొల్లేపల్లి విజయానంద్ భరత్ ప్రజావాణిలో పిర్యాదు చేశారు. ఈ భూమి వేల్పుల గుట్టకు 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. అంటే అసలు తనది కానీ భూమిలో పట్టాపొందినట్లు స్పష్టం అవుతోంది. సదరు సర్వేనంబర్ 126/83 సర్వే నంబర్ వేలునపల గుట్ట కారాజు ఖాతా అంటూ గుట్ట ఉన్న ప్రాంతాన్ని చిట్యాల రవీందర్ రెడ్డి అనే వ్యక్తికి లొకేషన్ మ్యాప్ ఇచ్చారు. లొకేషన్ మార్చి ప్రభుత్వ వేల్పుల గుట్ట మాయం చేయడంలో అధికార దుర్వినియోగం చేసి మ్యాప్ ఇచ్చిన సదరు సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు దారు మాలోత్ లీలా ఫిర్యాదు చేశారు. గుట్టను తరలించిన మొత్తం మట్టిపై మైనింగ్ శాఖ జరినామా విధించాలి. న్యాయం జరిగే వరకు ఫజర్యాదు చేస్తూనే ఉంటా, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని, గతంలో ఉన్న విచారణ అధికారిణి కొత్తగూడెం ఆర్డీవో స్వర్ణలత విచారణ పేరుతో కాలయాపన చేసి పాండురంగాపురం ఊరు మొత్తం కలిస్తే కానీ 126/83 ఎక్కడా ఉందో చెప్పలేము అని రాతపూర్వక సమాధానం ఇచ్చారు. అయితే అనుమతి పొందిన వ్యక్తికి 126/1 ఎందుకు మట్టి తోలారని, కానీ 126/83 వేరే వ్యక్తి పట్టా అనీ తేల్చలేదు. ఇప్పటికైనా మారిన విచారణ అధికారి అదనపు కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

**- విచారణ చేసి జరిమానా విధించారు : పాల్వంచ తహసీల్దార్ వివరణ...**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేల్పుల గుట్ట ప్రాంతాన్ని పరిశీలించారు. అదనపు కలెక్టర్‌ను విచారణ అదికారిగా నియమించడంతో ఆయన స్వయంగా అక్కడికి వెళ్లి అన్ని మ్యాప్‌లను పరిశీలించారు. ఆయన వెంట ఏడీ మైనింగ్, ఏడీ సర్వేయర్ విభాగం వారు విచారణకు చేపట్టారు. అక్రమంగా మట్టి తవ్వినందుకు ఫైన్ వేశారు. దానిపైన విచారణ జరుగుతోంది.

## వంద కోట్లు కాదు..వంద రూపాయలైనా హుండీలో వేశావా

(మొదటి పేజీ తరువాయి..)

తుళ్ళూరి బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన పొంగులేటి ఆత్మీయ సమావేశానికి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 ఏండ్లు గడుస్తున్నా ఒక్కసారి భద్రాద్రి రామయ్య పెండ్లికి వచ్చిన ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావునూతన తెలంగాణ రాష్ట్రంలో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రిని అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రగల్భాలు పలికి రూ.100 కోట్లు ప్రకటించారు కానీ ఇప్పటి వరకు భద్రాద్రి రామయ్య హుండీలో వంద రూపాయలు వేసిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు గిరిజనులకు, అర్హులైన గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇస్తానని చెప్పిన కేసీఆర్ ఇంత వరకు ఒక సెంటు భూమికి కూడా పోడు పట్టాలిచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు. మళ్ళీ ఎన్నికలు వచ్చాక ఇచ్చిన హామీలు గుర్తొచ్చి మళ్ళీ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నాలు చేస్తూ ఆదివాసీ, గిరిజనుల మనోభావాలతో ఆటలాడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు స్వరాష్ట్రం సాధించుకున్నాక మన ఉద్యోగాలు మనకు దక్కుతాయన్న ఆశతో అనేకమంది తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చి చివరికి బలిధానాలకు సైతం వెనకాడకుండా తెలంగాణ రాష్ట్రంను దక్కించుకున్నారని గుర్తుచేశారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన కొత్తలో ప్రజలకు ఇళ్ళు కట్టివ్వడం కాదు .. ఇంటికి అల్లుడు వస్తే బిడ్డ, అల్లుడుతో ఒక్క ఇంట్లో ఎలా ఉంటారన్న ఆలోచనతో అర్హులందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తారనని మాట ఇచ్చారని, దీంతో ప్రజలకు కేసీఆర్ అధికారంలోకి వస్తే ఇంత అభివృద్ధి జరుగుతుందా అని ఆశపడిన ప్రజలకు వారి ఆశలను నిరాశలు చేసి ఇచ్చిన మాటను నీటి మూటలు చేశారని మండిపడ్డారు. ఏదైనా ప్రభుత్వం తరుపున ఇచ్చిన ఏమైనా ఉన్నాయంటే కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కట్టించిన ఇండ్లనే ప్రజలు చూపుతున్నారని, అడప ... తడప కట్టించిన ఇండ్లను తమ పార్టీ నేతలకే పంచి ప్రజలందరికి ఇచ్చామని చెప్పుకుంటూ పత్రికలలో ప్రచురించుకుంటారని వ్యాఖ్యానించారు. దళిత పథకాన్ని ప్రతి నియోజకవర్గంలో కేవలం 100 మందికి ఇచ్చి చేతులు దులుపుకున్నారని, ఆ దళిత బంధు కూడా ఆ పార్టీ నాయకులకే పరిమితం అయ్యి అపహాస్యం పాలయ్యిందని, మళ్ళీ ఇప్పుడు కొత్తగా గిరిజన బంధు ఇస్తానని చెపుతూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు తమ శ్రమను ధార పోసి రూపాయి రూపాయి పోగేసి తమ పిల్లలను చదివిస్తుంటే .. ఎన్నో రాత్రులు నిద్రాహారాలు మాని చదువుకుని పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులకు భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం దెబ్బకొట్టిందని అన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతో పరీక్షలు రద్దు అవ్వడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమేనని అన్నారు. ఇంత పాపానికి ఒడిగట్టిన టీఎస్‌పీఎస్సీ కమిటీని ఇంతవరకు ఎందుకు బర్తరఫ్ చేయలేదని ప్రశ్నించారు. ఏదో సిట్ కమిటీని వేశామని చెప్పుకుంటున్నారని .. సిట్ అంటే రాష్ట్ర ప్రభుత్వ చెప్పుచేతల్లో పనిచేసే .. వారి కన్నుసైగల్లో పనిచేసే ఐపీఎస్ అధికారుల బృందమని ఆరోపించారు. ఈ పేపర్ లీకేజీ కేసును సీబీఐకు అప్పగించాలని, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరిహారంగా టీఎస్‌పీఎస్సీ పరీక్ష రాసిన ప్రతి విద్యార్ధి ఒక లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిరుద్యోగుకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఒక రూపాయి కూడా నిరుద్యోగుల ఖాతాలో జమ చేయలేదని, ఎన్నికలు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏఏ హామీలు ఇచ్చారో .. అధికారంలోకి వచ్చాక ఎన్ని హామీలు నెరవేర్చారో ఆయనే ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. భద్రాద్రిలో గిరిజనుల అభివృద్ధికి ఐటిడిఏ ఉంది కానీ అది కేవలం నామమాత్రపు ఐటిడిఏగా అలంకార ప్రాయంగా ఉందని అన్నారు. ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులు మంజూరు చేసిందో చెప్పాలని, నిధులు లేక ఐటిడిఏ అల్లాడి పోతుందని అన్నారు. ఇలా రాష్ట్రాన్ని ప్రజలను మభ్య పెడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చలేనోడు .. మళ్ళీ దేశాన్ని ఉద్ధరిస్తానని అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. అభివృద్ధి చేయమని అడిగితే సెక్యూరిటీ తొలగిస్తూ అధికార బలం చూపుతున్నారని, అధికారం శాశ్వతం కాదని, ఇప్పుడు అధికారంలో ఉండి సరైన గుణపాఠం నేర్చుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. భద్రాద్రి ఏజెన్సీలో అనేక మంది పేదవాళ్ళకు ఉచితంగా ఆపరేషన్‌లు చేసి ఎందరో మన్ననలు పొందిన డా.తెల్లం వెంకట్రావును ఎమ్మెల్యేగా గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే నా తదుపరి కార్యాచరణ చెప్పే సమయం ఆసన్నమైందని, ఆ రోజు అతి దగ్గరలోనే ఉందని అన్నారు.


**-అభివృద్ధి చేయమని అడిగితే .. గన్‌మెన్‌లను తొలగిస్తారా ..?**

**-కోరం కనకయ్య, డా.తెల్లం వెంకట్రావు**

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అభివృద్ధి చెయ్యమని అడిగితే గన్‌మెన్‌లను తొలగిస్తున్నారని తన అధికార మదంతో గన్‌మెన్‌లను తొలగిస్తున్నారని, అదే అధికార పార్టీ మాజీ ఎమ్మెల్యేలకు మాత్రం గన్‌మెన్‌లను కొనసాగిస్తారని, మాకు గన్‌మెన్‌లతో పనిలేదని, ప్రజలకు మాకెల్లప్పుడు అండగానే ఉంటారని, మేము పుట్టికతోనే గన్‌మెన్‌ల భద్రత నడుమ పుట్టలేదని జడ్పీచైర్మన్ కోరం కనకయ్య, డా.తెల్లం వెంకట్రావులు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాద్రికి మొదటి సారి వచ్చి భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి అభివృద్ధికి రూ.100 కోట్లు ప్రకటించారని, మళ్ళీ అతిపెద్ద విపత్తు సంబవించి గోదావరి వరదలతో అల్లాడిపోయిన ప్రజలను మొక్కుబడిగా పరామర్శించడానికి వచ్చి గోదావరి వరద బాధితుల సమస్యల పరిష్కారం కోసం రూ.1000 కోట్లు ప్రకటించారని, మొదటిసారి వచ్చినప్పుడు 100, రెండవ సారి వచ్చినప్పుడు ఒక సున్న పెంచి 1000 చేశారని, ఈ సారి శ్రీరామనవమికి ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చి మళ్ళీ ఇంకో సున్న పెంచి రూ.10వేల కోట్లు ఇస్తానని ప్రకటించే అవకాశ ముందని డా.తెల్లం వెంకట్రావు ఎద్దేవా చేశారు. భద్రాచలం ప్రాంత ప్రజలు కేసీఆర్ గారడి మాటలు వినటట్లు లేరని అన్నారు. వరదల సమయంలో కరకట్ట ఎత్తు పెంచి, వెడల్పు చేసి పొడుగు పెంచుతానని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఒక్క చెంచాడు మట్టి వేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. గత సంవత్సరంలో సంబవించిన గోదావరి వరదల కారణంగా నష్టపోయిన రైతులను అధికార పార్టీ నాయకులు నామమాత్రంగా వచ్చారు .. పరామర్శించారు .. వెళ్ళారు కానీ వారికి ఆదుకున్న నాధుడే లేరని అన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాత్రం సుమారు రూ.2కోట్లతో నిత్యావసర సరుకుల కిట్‌లను సుమారు 20వేల మంది ప్రజలకు అందజేశారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హామీలు మాటలకే మాత్రమే పరిమితమవుతున్నాయని, భద్రాచల రాముడన్న .. భద్రాచలం ప్రాంతం అన్నా ఎందుకు అంత వివక్షనో సమాధానం చెప్పాలని అన్నారు. అధికార పార్టీ ఎంపిలు ఎన్నికల సమయంలో భద్రాద్రి ప్రజలపై కపట ప్రేమ చూపుతారని, అధికారంలోకి రాగానే అసలి రంగు బయట పడుతుందని, నిజంగా భద్రాద్రిపై ప్రేమ ఉంటే ఒక్కసారి కూడా పార్లమెంట్‌లో రాష్ట్ర విభజనలో ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఆ పంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో కలపాలనే ప్రస్తావన ఒక్కసారి అన్న తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. భద్రాచలం నియోజకవర్గంలో ఏ ఇంటికి రూ.100 కోట్ల ప్రస్తావననే తీసుకువస్తున్నారని, సమాధానం చెప్పలేక తల దించుకోవాల్సి వస్తుందని, ఈ సారి బీఆర్ఎస్ పార్టీ తరుపున ఓట్లు అడగడానికి వెళ్తే ప్రజలు కొట్టేటట్టే ఉన్నారని అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ యొకన ఒంటెద్దు పోకడను అన్ని గమనిస్తుందని దుయ్యబట్టారు. మాకు గన్‌మెన్‌లు వద్దు .. భద్రాద్రిని అభివృద్ధి చెయ్యండి అంటూ కోరారు. ఈ సమ్మేళనంలో పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, వాజేడు జడ్పీటీసీ, ఎంపీటీసీ, దుమ్ముగూడెం జడ్పీటీసీ సీతమ్మ, వాజేడు నుండి ఆరుగురు ఎంపీటీసీలు, చర్ల నుండి ముగ్గురు ఎంపీటీసీలు, భద్రాచలం మండల బాధ్యులు రత్నం రమాకాంత్, మండల నాయకులు బొంబోతుల రాజీవ్, ఎం.డీ.నవాబ్, రత్నం రజనీకాంత్, చుక్కా సుధాకర్, విజయవెంకట్, గంగాభారతి, పిట్టల లక్ష్మీకాంతం, అదేవిధంగా పొంగులేటి అనుచరులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంగనోట్ల కలకలం

(మొదటి పేజీ తరువాయి..)



సత్తుపల్లి ఏరియాలో మంచి పరిచయాలు ఉన్నాయని రెడినడ అనే పేరు చెపితే అక్కడ అందరికీ తెలుసునని నేను ఆ నగదుకు ఇక్కడ వచ్చే బంగారం కంటే ఎక్కువ బంగారం ఇప్పిసానతనని నమ్మించాడు. సదరు వ్యక్తి మాటలు నమ్మి రూ.7.50 లక్షలు అప్పజెప్పాడు. ఎన్ని రోజులు అయినా బంగారం తేకపోవడంతో అనుమానం వచ్చిన బాధితుడు ఫోన్ చేయడంతో ఉగాది పండుగ రోజున రూ.7.50 లక్షలు నగదు అప్పజెప్పాడు. మరుసటి రోజున బంగారం చేయించేందుకు భార్యతో సహా కొత్తగూడెంలోని నగలు దుకాణానికి వెళ్లి నగలు కొనుగోలు చేసి డబ్బులు చెల్లించగా అవి దొంగ నోట్లని దుకాణం యజమాని చెప్పడంతో ఒక్కసారిగా ఖంగుతిన్నాడు. దీంతో బాధితుడు లబోదిబోమన్నాడు. కన్నీరు మున్నీరుగా విలపించాడు. రెడ్డికి ఫోన్ చేయగా స్విచ్చాఫ్ అని రావడంతో తాను మోసపోయినట్లు గ్రామ పెద్దలు సహాయంతో సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యాడు.

## స్కూటీపై వెళుతున్న దంపతులను ఢీకొట్టిన లారీ

### అక్కడిక్కడమే ఇద్దరు మృతి

**వైరా, మార్చి25,ప్రభాతవార్త:** వైరా రింగు రోడ్డు సెంటర్‌లో లారీ ఢీకొని దంపతులు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. సత్తుపల్లి నుంచి హైదరాబాద్ వెళుతున్న రంగా సుభాష్, రోజా దంపతులు స్థానిక రింగు సెంటర్ రాగానే వెనుక నుంచి వచ్చిన బొగ్గు లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే భార్యభర్తలు మృతి చెందారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# రాహుల్‌గాంధి పార్లమెంటు సభ్యత్వం రద్దు అప్రజాస్వామికం

-కక్షపూరితంగా బిజెపి ప్రభుత్వం-దేశం కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర కుటుంబానిది-జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు పువ్వాళ్ళ





వైరా, మార్చి 25,ప్రభాతవార్త:

కాంగ్రేస్ పార్టీనేత ఎంపి రాహుల్‌గాంధి పార్లమెంటు సభ్యత్వం రద్దు చేస్తూ నోటీస్ ఇవ్వడం అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్యానికి ఈరోజు బ్లాక్‌డే అని కాంగ్రేస్ పార్టీ జిల్లా అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. రాహుల్‌గాంధి సభ్యత్వం రద్దుచేస్తూ నోటీసు ఇవ్వడానికి నిరసిస్తూ టిపిసిసి సభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో మధిర క్రాస్ రోడ్డులో కాంగ్రేస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు నిరసన దీక్ష నిర్వహించారు. దీక్షా శిబిరాన్ని కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళదుర్గాప్రసాద్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయాల్లో కక్షపూరిత వాతావరణం సృష్టిస్తుందని అఆన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర ఉన్న కుటుంబం గాంధి కుటుంబం అన్నారు. ప్రతిపక్షాలపై సిబిఐ ఈడి దాడులు చేయడమే పనిగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిన ఇటువంటి బిజెపి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో దేశ ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. ఈ దీక్షా శిబిరాన్ని సిపిఎం, సిపిఐ తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. దీక్ష అనంతరం పార్టీ నాయకులు,కార్యకర్తలు మధిర క్రాస్ రోడ్డులో నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల కన్వీనర్ శీలం వెంకటనర్సిరెడ్డి, రాష్ట్ర కిసాన్ ఖేత్ నాయకులు దాసరి దానియేలు,నాయకులు వైరా నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పమ్మి అశోక్, పట్టణ పార్టీ అద్యక్షులు ఏదునూరి సీతారాములు, వేముల కృష్ణప్రసాద్, లచ్చినాయక్, బోళ్ళ గంగారావు, పొదిలి హరినాధ్, పాలేటి నర్సింహారావు, ఫణితి శ్రీను, గుగులోతు రాము, నగేష్, పల్లపు కొండలు, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లపల్లి సొసైటీలో ఇద్దరికి బీమా చెక్కులు అందజేత



సత్తుపల్లి,మార్చి 25,ప్రభాతవార్త:

మండల పరిధిలోని కాకర్లపల్లి సొసైటీలో సభ్యులుగా ఉన్న బోయినపల్లి నాగేంద్రప్రసాద్, మరియు కొర్స సురేష్ కుమార్‌లు ప్రమాద వశాత్తు మృతి చెందడం వల్ల అట్టి కుటుంబాల వారికి సొసైటీ నందు గ్రూఫ్ ఇన్సూరెన్స్ ద్వారా నామినీలైన లక్ష్మీ సౌజన్య మరియు రాఘలతలకు ఒకొక్కరికీ రూ. 50 వేల విలువగల చెక్కులను సొసైటీ అధ్యక్షులు తుమ్మూరు ప్రసాద్ అందజేయడం జరిగింది. సొసైటీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ మోరంపూడి వెంకటేశ్వరరావు, కిలారి రాంబాబు, గ్రామ ప్రముఖులు కంచర్ల రమేష్, కిలారి కేశవరావు, బి. శివన్నారాయణ, పి. రాములు, జున్నులూరి విమల, కొలికిపోగు సర్వేశ్వరరావు, సిబ్బంది రాంబాబు తదితరుల పాల్గొన్నారు.

## నేటి నుంచి జేవీఆర్‌లో విశ్వ విద్యాలయ తరగతులు ప్రారంభం

సత్తుపల్లి,మార్చి 25,ప్రభాతవార్త:

సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డా. బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అధ్యాయన కేంద్రం నందు విద్యనభ్యశిస్తున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరంపు విద్యార్థులకు నేటి నుంచి 26 వ తేదీ నుంచి ప్రతి ఆదివారం తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి. రామచంద్రరావు మరియు అధ్యయన కేంద్ర సమన్వయ కర్త పల్లా శ్రీనివాస్ శనివారం పత్రికలకు తెలిపారు. వివరాలకు సెల్ నెం. 7382929742 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## మాజీ జర్నలిస్టు ఆత్మహత్య

కారేపల్లి, ప్రభాతవార్త :

అనారోగ్యం తాళలేక మాజీ జర్నలిస్టు నర్సింగు ఉమామహేవ్వర్‌రావు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం జరిగింది. గ్రామస్థులు కథనం ప్రకారం... సీపీఎం పార్టీలో అనేక సంవత్సరాలు పనిచేసి ప్రజాశక్తి విలేకరిగా కూడా పనిచేసిన నర్సింగ్ ఉమామహేశ్వరరావు (54) శనివారం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇటీవల కాన్సర్ మహమ్మారితో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో చికిత్స కోసం హైదరాబాద్ వెళ్లిన ఉమామహేహ్వరరావు శనివారం తెల్లవారుజామున కారేపల్లిలోని ఇంటికి తిరిగి వచ్చాడు. సాయంత్రం సమయంలో పక్క ఇంటి వారు టీ తీసుకొని వచ్చి ఉమామహేశ్వర్‌రావును పిలిచిన పలకక పోవటంతో తలుపు నెట్టి చూడగా ఫ్యాన్‌కు ఉరివేకొని ఉన్నాడు. మృతునికి భార్య నాగేంద్ర, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## రింగ్ సెంటర్‌లో కాంగ్రెస్ ధర్నా



సత్తుపల్లి,మార్చి 25,ప్రభాతవార్త:

సత్తుపల్లి ప్రధాన రింగ్ సెంటర్ వద్ద బీజేపీ ప్రభుత్వం నిరంకుశ ప్రజా స్వామ్యానికి విరుద్దంగా వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఏఐసిసి సభ్యులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం ధరాన నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. పరువు నష్టం కేసులు రాహుల్ గాంధీ మీద అనైతిక చర్యకు వ్యతిరేకంగా ప్రదాని నరేంద్ర మోడీ ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేశాడని దీనికి నిరనసగా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు సత్తుపల్లి బస్టాండ్ రింగ్ సెంటర్ నందు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు హాజరై నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించి అనంతరం దిష్టి బొమ్మ దగ్దం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సంభాని మాట్లాడుతూ దేశ ఐక్యత ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ భారత్ జోడో యాత్ర చేపట్టడం, పార్లమెంట్‌లో ఆదాని, మోడీ చీకటి స్నేహంపై నిలదీయడాన్ని ప్రధాని మోడీ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆయన అన్నారు. రాజకీయ విమర్శలను వ్యక్తిగత కక్షగా మోడీ తీసుకుంటున్నారని, బీజేపీ ప్రభుత్వ దుశ్చర్యను ప్రజా స్వామ్యవాధులంతా ముక్త కంఠంతో ఖండించాలని సంబాని పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బి. మనోహర్ రెడ్డి, సత్తుపల్లి పట్టణ మరియు మండల అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్‌రాజు, శివ వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, పట్టణ వర్కింగ్ అ ధ్యక్షులు కాలం కృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, కాంగ్రెస్ నాయకులు వెలిశాల వెంకటాచారి, దేవుళ్ల పెద్దిరాజు, కాసర చంద్రశేఖర్‌రెడ్డి, నాగల రామారావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై తోట నాగరాజు బదిలీ

ముదిగొండ,మార్చి 25, ప్రభాతవార్త :



ముదిగొండ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై తోట నాగరాజు తాత్కాలిక బదిలీపై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు మధిర రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న నరేస్‌ను ముదిగొండ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

## నేరాలు-దారుణాలు

## బీసీ సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడిగా మాధవరావు



సత్తుపల్లి,మార్చి 25,ప్రభాతవార్త:

సత్తుపల్లి పట్టణానికి చెందిన సిల్లపల్లి మాధవరావును జీతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని ఆ సంఘం జాతీయ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం సత్తుపల్లిలోని నియోజకవర్గ స్థాయి కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సంఘం అధ్యక్షులు దుస్తా వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించగా, ముఖ్య అతిధిగా శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, దీనిలో భాగంగా శనివారం సత్తుపల్లిలో కమిటీ ఏర్పాటు చేసినట్లు పట్టణ అధ్యక్షుడిగా మాధవరావుని నియమించామని, పట్టణ ప్రధాన కార్యదర్శిగా రాయల కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శిగా జి.రామకృష్ణ, సత్తుపల్లి నియోజకవర్గ కార్యదర్శిగా వి. నాగభూషణం, మండల కార్యదర్శిగా పరాంకుశం భాస్కర్‌రావులకు నియామక పత్రాలు అందజేసినట్లు ఈ సందర్భంగా శ్రీనివాస్ తెలిపరు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి టి. రాంగారావు, ఉపాధ్యక్షులు పి. రామకృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. వసంత్ కుమార్, ఆ సంఘం నాయకులు సుభాష్ గౌడ్, బజ్జూరు గోపి, చెక్కిలాల వంశీ పాల్గొన్నారు.

## సుజాతనగర్‌లో మోడీ దిష్టిబొమ్మ దహనం



సుజాతనగర్, మార్చి 25 - ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని కుట్రపూరితంగా రద్దు చేయడం అప్రజాస్వామికమని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్రమోడీ నియంతృత్వ విధానాన్ని అంతం చేయాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని, ప్రజాస్వామ్య దేశంలో ఇవి చీకటి రోజులుగా అభివర్ణిస్తూ రాహుల్‌గాంధీ మీద తీసుకున్న నిర్ణయాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. యువజన కాంగ్రెస్ జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ ఆబీద్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిస్టిబొమ్మను దగ్ధం చేశారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి, భావ ప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టులాంటిదని అన్నారు. దేశ ఐక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ భారత్ జోడో యాత్ర చేపట్టడం, అదానీ మోడీ చీకటి స్నేహంపై నిలదీయడం కేంద్రానికి రుచించలేదని అన్నారు. అదానీ కంపెనీల వ్యవహారాలపై జేపీసీ వేయాలని పార్లమెంట్ వేదికగా పోరాటం చేయడం, ప్రధాని మోడీకి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయన్నారు. అనంతరం కేంద్రం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆబీద్, బానోత్ కోటేష్ నాయక్, మాచిన శ్రీకాంత్, లోసెట్టి నాగార్జున, బాలు భద్రరావు, వీరాపురం రామలక్ష్మణ్, గరిక జయరాజు, చీమట చంద్రయ్య, చిన్న వెంకటేశ్వర్లు, సంతోష్, సురేష్ గుప్తా, కవిన్, సంపత్, తేజావత్ సాయి, శ్రీకాంత్, రాజులు పాల్గొన్నారు.

## మధిర రూరల్ ఎస్ఐ బదిలీ

మధిరటౌన్,మార్చి 25ప్రభాతవార్త

మధిర రూరల్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నరేష్ ను ముదిగొండ పోలీస్‌స్టేషన్‌కు బదిలీచేస్తూ ఖమ్మం సిపి విష్ణువారియర్ శనివారం ఉత్తర్వులు జారీ చేసారు. ముదిగొండలో పనిచేస్తున్న నాగరాజును ఖమ్మం టూటౌన్‌కు, అక్కడ పనిచేస్తున్న శ్రీధర్‌ను మధిర రూరల్‌కు పోస్టింగ్ ఇచ్చారు. తాత్కాలిక బదిలీల పేరుతో ఈప్రక్రియను చేపట్టినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.




## మచ్చ శ్రీనివాస్‌యాదవ్‌పై దాడి హేయమైన చర్య

చర్ల, ప్రభాతవార్త :



అఖిల భారత యాదవ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్‌పై రౌడీ ముకలా దాడి హేయమైన చర్య అని అఖిల భారత యాదవ మహాసభ చర్ల మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. తన సొంత నిధులు రూ.5కోట్లతో పాల్వంచలో ఆత్మ లింగేశ్వర్ స్వామి శివాలయం నిర్మిస్తున్న ఆలయ ధర్మకర్త, అఖిల భారత యాదవ్ సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్‌పై రౌడీ ముకలా దాడి చేయడం సమంజనం కాదని, యాదవ్ సంఘం జిల్లా నాయకులు, నక్కిన బోయిన శ్రీనివాస్‌యాదవ్, సాయిలా తిరుపతియ్య యాదవ్, మండల అధ్యక్ష కార్యదర్శులు గోసుల నర్సింహరావ్ యాదవ్, మెంతుల నర్సింహారావు యాదవ్, జిల్లా స్టిరింగ్ కమిటీ సభ్యులు పంకు వెంకట్ యాదవ్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు శనివారం చర్ల మండల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులు సరికావు అని ఏమైనా ఉంటే చట్ట పరంగా తేల్చుకోవాలి అని అన్నారు. దాడి చేసిన వారిపై పోలీసులు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ్ సంఘం నాయకులు పోలిబోయిన నాగేశ్వరావు యాదవ్, బంటు ఏడుకొండలు యాదవ్, పోలిబోయిన శ్రీనివాస్ యాదవ్, సెరబోయిన నరసింహరావ్ యాదవ్, యాదల వెంకటేశ్వరావ్ యాదవ్, బంటు రంబాబు యాదవ్, మర్లపాటి భాను ప్రసాద్ యాదవ్, గొల్ల శ్రీనివాస్ యాదవ్, కొండ వీర్రాజు యాదవ్, మెంతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆల్ పెన్షనర్స్ ధర్నా

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం ధర్నా నిర్వహించి భద్రాచలం ఆర్‌డిఓ రత్నకళ్యాణికి మెమోరాండంను భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అందజేశారు. ముందుగా భద్రాచలం పట్టణంలోని పాత ఎల్ఐసీ ఆఫీసు రోడ్డులో గల ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంనుండి పెన్షనర్స్ ప్లకార్డులను చేబూని నెలమొదటి తేదీకే పెన్షన్లు చెల్లించాలని, బకాయి పడ్డ మూడు డిఆర్ వాయిదాలను ప్రకటించాలని, 1-7-2023 నుండి వర్తించునట్లు పీఆర్‌సీ వేయాలని, పెన్షనర్లు పొందేది జీవన భృతి, జీవన భృతిపై ఆదాయపు పన్ను రద్దు చేయాలని, మెడికల్ రీయంబర్స్‌మెంటు రూ.5లక్షలుగా ప్రకటించాలని, పెన్షనర్స్ ఐక్యత వర్ధిల్లాలి అని, టీపీఆర్‌పీఏ వర్ధిల్లాలని మోటారు వాహనాలపై నినదిస్తూ ప్రదర్శన సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో కెఎస్ఎల్‌వీ ప్రసాద్, మంగయ్య, చల్లగుళ్ల నాగేశ్వరరావు, డి.కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ, సుబ్బయ్య చౌదరి, పంపన సత్యనారాయణ, పి.కోటేశ్వరరావు, నాగలక్ష్మి, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, పరిటాల సుబ్బారావు, శివప్రసాద్, రాజబాబు, నాగరాజు, ఏటకాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# 70 శాతం బీఆర్ఎస్ ఖాళీ..

**-పొంగులేటి ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలివెళ్ళిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, కార్యకర్తలు**

**-దుమ్ముగూడెం మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీగా గండి**

**-ఇంకా పార్టీ ఖాళీ అవుతుందంటున్న పొంగులేటి వర్గీయులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఓటు బ్యాంకుకి భారీగా గండి పడనుంది. టీఆర్ఎస్ భద్రాచలంలోని శనివారం జరిగిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి దుమ్ముగూడెం మండలం నుండి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్ళారు. దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ ఆధ్వర్యంలో సుమారు 2500ల మంది దుమ్ముగూడెం నుండి ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్ళినట్లు తెలుస్తుంది. గత కొంత కాలంగా దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్న ఆ పార్టీ శ్రేణులు పొంగులేటి వైపు మొగ్గుచూపి ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్ళారు. దుమ్ముగూడెం మండలంలోని 18 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామపంచాయతీ సర్పంచ్‌లు ఉండగా అందులో 13 మంది సర్పంచ్‌లు ఆత్మీయ సమ్మేళనానికి వెళ్ళినట్లు తెలుస్తుంది. అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎంపీటీసీలలో ముగ్గురు ఎంపీటీసీలు భద్రాచలం మీటింగ్‌కు వెళ్ళారు. గ్రామాలలో తిరుగుతూ ఆత్మీయ సమ్మేళనానికి జన సమీకరణ చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంతో బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండలంలో 70 శాతం ఖాళీ అవుతుందని పొంగులేటి వర్గీయులు భావిస్తున్నారు. ఏది ఏమైనా దుమ్ముగూడెం మండలంలోని బీఆర్ఎస్ పార్టీకి పొంగులేటి వర్గం పేరుతో భారీ దెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయి. ముందు ముందు ఇంకెంతమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు పొంగులేటి వర్గంలో చేరుతారో ఎదురుచూడాల్సి ఉంది.

• గత కొన్ని రోజులుగా జడ్పీటీసీ తెల్లం సీతమ్మ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పొంగులేటి వర్గీయులు



# శ్రీరామనవమికి పర్ణశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-పర్ణశాలలో అధికారులతో సమీక్షించిన దేవస్థానం ఈవో రమాదేవీ**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీరామనవమి సందర్భంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవీ దేవస్థానం అధికారులను, గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ నెల 30వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం అంగరంగవైభవంగా జరగనుంది. నవమి సందర్భంగా పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఈవో ఆదేశించారు. దుమ్ముగూడెం మండల తహసిల్దార్, సీ.ఐ దోమల రమేష్ గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, పర్ణశాల దేవాలయ అధికారులతో శనివారం పర్ణశాల దేవాలయ ఆవరణలో నవమి ఏర్పాట్లపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవీ మాట్లాడుతూ .. నవమి సందర్భంగా పర్ణశాలకు వచ్చే భక్తులకు స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్ ఏర్పాట్లు, బారికేడ్ల ఏర్పాట్లు, కళ్యాణ మండప ఏర్పాట్లను, పుష్కర ఘాట్‌ల వద్ద పుణ్యస్నానాలు ఆచరించే విధంగా తగిన జాగ్రత్తలు, తాత్కాలిక డ్రస్సింగ్ రూంలు, మరుగుదొడ్లను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆమె సమీక్షలో అధికారులకు తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి భద్రాచలం వచ్చి అనంతరం పర్ణశాల వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు ముమ్మర పరచాలని ఆమె ఆదేశించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో దేవస్థానం అధికారులు శేఖర్, పంచాయతీ కార్యదర్శి ప్రసాదరెడ్డి, ఆర్.ఐ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని అక్రమంగా రద్దు చేసి అనర్హత వేటు వేయటాన్ని నిరసిస్తూ శనివారం బూర్గంపహాడ్ సెంటర్‌లో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను బట్టా విజయ్ గాంధీ, టీపీసీసీ సభ్యులు చంద సంతోష్, బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ హాథ్ సే హాథ్ జోడో అభియాన్ పాదయాత్ర పేరుతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మొత్తం నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి, ప్రజాదరణ పొందితే తట్టుకోలేక కక్ష్య పూరితంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేసింది అన్నారు. మామూలు పరువు నష్టం దావా కేసులో క్రింది కోర్టు శిక్ష విధించంగనే అప్పీలు వెళ్లి న్యాయం పొందే అవకాశం ఉన్నా పార్లమెంటు సెక్రెటరీ వెంటనే రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయటం దిగజారుడు రాజకీయానికి నిదర్శనం అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీపైన కక్ష్య పూరితంగా వేటు వేయటం దుర్మార్గమైన చర్య అని అన్నారు. రాహుల్‌పై వేసిన అనర్హత వేటును ఎత్తివేయకుంటే పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కణితి కృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు, పూలపెల్లి సుధాకర్‌రెడ్డి టౌన్ అధ్యక్షుడు, మందా నాగరాజు, రైమ్ ఖాన్, గాదె విజయరెడ్డి, కైపు శ్రీనివాస్‌రెడ్డి, పోలోకొండా ప్రభాకర్, లక్ష్మణ్, రాములు, సీనియర్ నాయకులు బొర్రా భద్రయ్య, యువజన నాయకులు నిమ్మల హరీష్ యాదవ్, సారధి, సత్తిపండబు, కోర్సా వెంకట్, ప్రవీణ్, మర్రం రాంబాబు, సోషల్ మీడియా సభ్యులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా పై అవగాహన

**బోనకల్, మార్చి 25, ప్రభాతవార్త :**
మధిర ప్రాజెక్టు పరిధిలోని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడీ కార్యక్రమంలో భాగంగా శనివారం చిరునోముల, జానికిపురం ఉన్నత పాఠశాలలోని కిషోర బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసీడీపీవో కమలప్రియ మాట్లాడుతూ.... అధిక పోషక విలువలు గల మిల్లెట్లపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వాటిని వాడుట వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ నెల 20 నుండి ఏప్రిల్ 3వరకు అంగన్వాడీ స్దాయి, గ్రామ స్దాయి, ప్రాజెక్ట్ స్దాయిలో నిర్వహించనున్న పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉన్నత పాఠశాలల్లో అలాగే అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ....



మిల్లెట్స్‌ను ప్రోత్సహించటం, మిల్లెట్స్ ప్రచారం అంశాలపై పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లోని కిషోర్ బాలకలకు స్దానికంగా లభించే మినుములు, మిల్లెట్స్‌లో ఉండే పోషక విలువలను గూర్చి వివరించారు. పోషణ్ సక్వాడలో మిల్లెట్స్ రకాలు, ఆహారం యొక్క ప్రాముఖ్యత వైవిద్యంపై అవగాహన కల్పించారు. రక్తహీనత, ఐరన్, మిటమిన్ సి లోపం ఏర్పడకుండా ఉండేందుకు అవి అధికంగా ఉండే ఆహారం మిల్లెట్స్ పై అవగాహన కల్పించారు. పాఠశాలలోని కిషోర బాలికలకు రక్త పరీక్షలు,



హెచ్‌బి .పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ పోషణ్ పక్వాడ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో కమలప్రియ, సూపర్వైజర్ రమాదేవి, ఎంపీటీసీ హైమవతి, పలువురు ప్రజా ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, ఏఎన్ఎం వాణి, అంగన్వాడీ టీచర్లు నాగరత్నం, వరలక్ష్మి, జ్యోతి సునీత, ఆశా కార్యకర్తలు, పలువురు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# మధిర అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం

## రూ.12.28కోట్ల అభివృద్ధిపనుల ప్రారంభించిన మంత్రి పువ్వాడ,ఎంపి నామా





**మధిరటౌన్,మార్చి25ప్రభాతవార్త**
మధిర పట్టణంలో కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, పలు పనులకు భూమిపూజలను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శనివారం నిర్వహించారు. తొలుత మధిరకు వచ్చే క్రమంలో ఆయనతో పాటు ఎంపి నామానాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతామధు, ఇతర ప్రజాప్రతినిధులకు మండల పరిధిలోని ఆత్కూరు గ్రామం వద్ద జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ నేతృత్వంలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికి భారీ మోటార్‌సైకిల్‌ర్యాలీతో వేదికవద్దకు తొడ్కొని వచ్చారు. కార్యక్రమాలలో బాగంగా తొలుత రూ.5.70కోట్లతో చేపట్టిన మధిర చెరువు కట్ట(ట్యాంక్‌బండ్) పనులను జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్‌తో కలిసి ప్రారంభించారు. అక్కడే చెరువులో ఏర్పాటుచేసిన బోటుషికారును ప్రారంభించిన ఆయన అనంతరం రూ.4.50కోట్లతో నిర్మించిన సమీకృతమార్కెట్

బ . ´ వ న ా ని

ప్రారంభించారు. అనంతరం రూ.2.08కోట్ల ఎల్ఆర్ఎస్ నిధులతో కొత్తగా చేపట్టనున్న రోడ్డ వైడనింగ్,సిసిరోడ్లు, సెంట్రల్‌లైటింగ్ పనులకు శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం పట్టణానికి ధీటుగా మధిరను మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఇచ్చిన హామీలో



బాగంగా ఇప్పటికే వందపడకల ఆసుపత్రి భవనంతో పాటు స్వచ్ఛమధిర దిశగా పట్టణంలో కోట్లరూ పాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింద న్నారు. ఈరోజు ప్రారంభించిన ట్యాంక్‌బండ్‌తో పట్టణానికి ఓకొత్తశోభ వచ్చిందన్న ఆయన మధిర మున్సిపల్‌భవన నిర్మాణానికి గాను రూ.2.50కోట్లు, ఆంబేద్కర్‌ఆడిటోరియంకు రూ.3కోట్లు, అంతర్గత రహదారులకు గాను మరో రూ.2కోట్లతో పనులు చేపట్టడానికి వీలుగా నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమాల్లో జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్, కొండబాలకోటేశ్వరరావు, డిసిసిబిఛైర్మన్ కూరాకులనాగభూషణం, డిసిఎంఎస్ ఛైర్మన్ రాయలశేషగిరిరావు, రైతుబంధు కన్వీనర్ నల్లమలవెంకటేశ్వరరావు, మున్సిపల్‌ఛైర్‌పర్సన్ మొండితోకలత, వైస్‌పర్సన్ శీలంవిద్యాలత, మల్లాదివాసు, సవిత, తహశీల్దార్ కృష్ణసాగరపురాజేష్, కమీషనర్‌రమాదేవి, టిపిఓరవేష్, జిల్లా పర్యాటకశాఖాధికారి సుమన్‌చక్రవర్తి, పలువురు ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో ఎస్ఎస్‌సీ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఎస్ఎస్‌సీ పరీక్ష కేంద్రాన్ని విద్యశాఖ అధికారులు తొలగించడం పట్ల దుమ్ముగూడెం గ్రామస్తులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యకమిటీ సభ్యులు శనివారం దుమ్ముగూడెం ఎంఈవో కార్యాలయం వద్ద, జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దుమ్ముగూడెం గ్రామానికి ఎంతో చరిత్ర ఉందని, 1963 నుండి ఎస్ఎస్ఎల్‌సీ పరీక్ష కేంద్రం ఉండేదని అప్పటి నుండి గత సంవత్సరం వరకు ఎస్ఎస్‌సీ పరీక్ష కేంద్రం ఉండడం వల్ల పరీక్ష రాసే విద్యార్థులకు పరీక్ష కేంద్రం ఎంతో అందుబాటులో ఉండేదని, అటువంటి పరీక్షా కేంద్రాన్ని విద్య శాఖ అధికారులు తొలగించడాన్ని వారు ఖండించారు. దుమ్ముగూడెం గ్రామంలో కస్తూరిభా పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులు, దుమ్ముగూడెం పాఠశాలలో జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, అకారణంగా పరీక్ష కేంద్రాన్ని తొలగించడం అన్యాయం అని వారు అన్నారు. కొన్ని దశాబ్దాలుగా నడుస్తున్న ఎస్ఎస్‌సీ పరీక్ష కేంద్రాన్ని తొలగించడం ఏంటని వారు అధికారులను ప్రశ్నిస్తున్నారు.



దుమ్ముగూడెం గ్రామంలో ఎస్ఎస్‌సీ పరీక్ష కేంద్రాన్ని పునఃరుద్దరించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ మడి రాజేష్, ఎస్ఎంసీ సభ్యులు షేక్ హుస్సేన్ అహ్మద్, ముసలి రాంబాబు, కణితి నర్సింహారావు, వీ.ఆదిలక్ష్మి, దుర్గ, కెల్లా శేఖర్, బైరెడ్డి విశ్వేశ్వరరావు, దేవ, తదితరులు పాల్గొన్నారు.




## నేషనల్ పంచాయతీ అవార్డ్సు ఎంపిక



**బోనకల్, మార్చి 25, ప్రభాతవార్త :**
నేషనల్ పంచాయితీ ఆవార్డ్సు ఎంపికలలో బోనకల్ చిరునోముల గ్రామ పంచాయితీలు జిల్లా స్దాయికి ఎంపికైయ్యాయి. మౌలిక వసతులు గల గ్రామ పంచాయితీగా బోనకల్ మెరుగైన జీవనోపాధి కల్పించిన గ్రామ పంచాయితీగా చిరునోముల గ్రామ పంచాయితీలు మండల స్దాయి నుండి జిల్లా స్దాయికి ఎంపికైయ్యాయి. ఈ క్రమంలో శనివారం జిల్లా కలెక్టరేట్‌లో రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్, సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ చేతుల మీదుగా శనివారం మెమెంట్‌లతో పాటు ప్రరశంసా ప్రతాలను అందజేసి ఆయా పంచాయితీల సర్పంచ్, కార్యర్ధులను ఘనంగా సన్మానించారు.

## జాతీయ అవార్డు వచ్చిన సర్పంచ్‌కి సన్మానం



**బోనకల్, మార్చి 25, ప్రభాతవార్త :**
బోనకల్ జాతీయ గ్రామపంచాయితీ పురస్కారాలలో భాగంగా బోనకల్ మండలంలో గార్లపాడు గ్రామ పంచాయితీ ఉత్తమ గ్రామ పంచాయితీలుగా ఎంపికైన, సర్పంచ్ దారెల్లి నర్సమ్మని, రెవరెండ్ ఫాదర్ కొమ్ము అంతోని, పాలురు విచారణ గురువులు, రెవరెండ్ ఫాదర్ మలమట్టి ఏసురత్నం ప్రొద్దుటూరు విచారణ గురువులు, ఫాదర్ రసాయిలు చింతకాని విచారన గురువులు, వారు కలిసి దిశాలతో పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సుందర్‌రావు మాస్టర్, జయరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చింతగుప్ప సర్పంచ్‌కు కలెక్టర్ సన్మానం




**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ పంచాయతీ పురస్కారాలు 2021 -2022 సంవత్సరానికి చింతగుప్ప గ్రామపంచాయతీ అవార్డును పొందడంతో ఆ గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శులను కలెక్టర్ అనుదీప్ శనివారం కలెక్టరేట్‌లో సన్మానించారు. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలో చింతగుప్ప గ్రామపంచాయతీ ఉమెన్స్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో మూడవ స్థానం కైవసం చేసుకుని అవార్డు పొందింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ కట్టం కృష్ణ, కార్యదర్శి పీ.వెంకట్‌లను జిల్లా కలెక్టర్ అనుదీప్ వారి ఇరువురిని సన్మానించి అవార్డు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో విద్యలత, డీఆర్‌డీవో జీ.మధుసూదన్‌రాజు, జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మీరమాకాంత్, ఎంపీడీవో ఎం.చంద్రమైళి, ఎంపీవో జీ.ముత్యాలరావు, పాల్గొన్నారు.




# ఇంటర్ పరీక్షల్లో జోరుగా మాస్ కాపీ

- నిద్రావస్తలో జిల్లా విద్యాశాఖ అధికారులు
- మాస్‌కాపీ జరుగుతుందని ముందే తెలియపర్చిన 'వార్తా'



చం(దుగొండ, మార్చి 25 - (ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మరోపక్క గ్రూప్ వన్ పరీక్ష పేపర్ లీక్‌పై రాష్ట్రమంతా అల్లకల్లోలం అవుతుంది. అధికారులు మాత్రం మాకు రావాల్సిన మామూలు వస్తున్నాయి... చాలు అన్నట్లుగా కొందరు అధికారులు అండతో మండలంలో జరుగుతున్న ఇంటర్ పరీక్షల్లో జోరుగా మాస్ కాపీ జరుగుతుంది. మాసే కాపీని ముందుగానే పసిగట్టిన ప్రభాతవార్త పత్రికలో శీర్షిక ప్రచురమైంది. అది నిజమే అని తేలింది. శనివారం జరిగిన పరీక్షలు జరుగుతున్న సమయంలో భవనం ఎనక భాగంలో ఉన్న కిటికీలలో నుంచి విద్యార్థులకు కొందరు స్లిప్పులు అందిసూనత ప్రభాతవార్తకి అడ్డంగా బుక్కై అక్కడ నుంచి జారుకున్నారు. పిల్లీకళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా అధికారులు పరీక్షలు నిర్వహిస్తున్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్న స్లిప్పులు మాత్రం అందుతూనే ఉన్నాయి. అయినా ఎనకట పెద్దవాళ్ల అన్నట్లుగా బయట దొంగతనం జరిగితే పట్టుకోవచ్చు కానీ... ఇంట్లో దొంగలను ఈశ్వరుడైనా పట్టుకోలేడు అన్న మాట నిజమే అని నిరూపించుకున్నారు. దాన్ని పసిగిట్టన వార్తా పత్రిక ముందుగానే మండలంలో మాస్ కాపీయింగ్‌కు అడ్డాగా మండల కేంద్రంగా వచ్చిన వార్త నిజమని నిరూపించుకున్నారు. ఇంత జరుగుతున్న జిల్లా అధికారులు స్పందించకపోవడంతో మండల అధికారులతో పాటు జిల్లా అధికారులపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి అధికారులు ఉండటం వల్లనే ప్రశ్నాపత్రాలు లీకై పలు విద్యార్థుల ఆత్మహత్యలకు కారకులవుతారని మీడియా ద్వారా పత్రికల ద్వారా రోజు వార్తలు వస్తున్న అధికారుల తీరు మారకపోవడం దురదృష్టకరం.

## గంజాయి రవాణా చేసినా, సేవించినా చట్టపరమైన చరనయలు తప్పవు

- పాల్వంచ పట్టణ ఎస్సై నరేష్

పాల్వంచ క్రైం, మార్చి 25 - ప్రభాతవార్త:



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిస కావొద్దని, సమాజంలో ముఖ్యంగా యువకులు చెడు వ్యసనాలకు బానిస కావొద్దని పాల్వంచ పట్టణ ఎస్సై నరేష్ అన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, అవగాహన కల్పిస్తున్న తప్పుదోవ పడుతున్న యువతపై కఠిన చర్యలు తప్పవన్నారు. మీపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను వమ్ముచేయవద్దని మత్తు పదార్థాలకు బానిసలైతే మీపై ఆధారపడిన కుటుంబాలు వీధిన పడతాయని హెచ్చరించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు అయి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, తప్పుదోవ పడుతున్న యువతపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఎవరైనా గంజాయి తరలించినా, సేవించినా వెంటనే ఎస్సై నరేష్ - 8712682050, ఎస్సై ప్రవీణ్ - 8712682052, పోలీస్ స్టేషన్ 8712682051 నంబర్లకు సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

చుంచుపల్లి, మార్చి 25 - ప్రభాతవార్త:



రుద్రంపూర్ గ్రామ పంచాయతీ మౌనిక గ్రామ సమైక్య వీవోఏ స్వర్ణరేఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గౌతంపూర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్, ఉప సర్పంచ్ షాహిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా అందరూ కలిసి ఆనందంతో భోజనాలు చేశారు. ఆటపాటలతో సందడి చేశారు. పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అక్కారపు సుందర బాయమ్మ, మున్నీసా, విజయ, కావ్య, రోస్, మహేశ్వరి, పావని, సీసీలు భాగ్యమ్మ, సత్యవతి, నర్సింహారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ అకాల మృతికి సీపీఐ సంతాపం

చుంచుపల్లి, మార్చి 25 - ప్రభాతవార్త:



అందరికీ ఆప్తురాలు, ప్రతీ ఒక్కరికీ మార్గదర్శకంగా నిలిచిన ఓ మంచి మనిసిని కోల్పోవడం బాధాకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలు అన్నారు. మండలంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీకి చెందిన పేరబోయిన ఐలమ్మ (70) శుక్రవారం కొమరెల్లి జాతరకు హాజరై గుండెపోటుతో జాతరలో అకస్మాత్తుగా మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని శనివారం వారు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. వారి వెంట మధు, రాజేంద్రప్రసాద్, లంకె హనుమంతు, మద్దెల ఝాన్సీరాం, బోగ శ్రీధర్, మద్దెల రజనీకాంత్, భాస్కర్, నక్కా సామ్సన్ రాజు, సీమకుర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 116 కేజీల నిషేదిత గంజాయి పట్టివేత

కొత్తగూడెం క్రైం, మార్చి 25 - ప్రభాతవార్త:



డిప్యూటీ కమిషనర్ ఆఫన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గణేష్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జానయ్యల ఆదేశాల మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరమ్‌చంద్ ఆధ్వర్యంలో సిబ్బందితో ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఆ సమయంలో ఒరిస్సా నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న అనుమానాస్పదంగా ఉన్న ఒక వైపు, కారును సోదా చేశారు. ఆ బైక్, కారులో రెండింటిలో కలిసి 116 కేజీల నిషేదిత గంజాయిని స్వాధీనపర్చుకొని నింధితులైన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి పట్టుకున్న గంజాయి, బైక్, కారులను కొత్తగూడెం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చట్టప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడుల్లో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డీటీఎఫ్ రాజు, ఎక్సైజ్ ఎస్సై అవోక్‌కుమార్, గౌతమ్, సాయికుమార్, రామకృష్ణ గౌడ్, హబీబ్, సుమంత్ ఖన్నా, రాము, సత్యనారాయణలు పాల్గొన్నారు.

## హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి

- బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

కొత్తగూడెం, మార్చి 25 - ప్రభాతవార్త:



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. ఏరియా కార్పోరేట్ కార్యాలయంలోజరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం యూనియన్‌లో చేరిన కనుకుంట్ల జశ్వంత్ కుమార్, తుమ్మ రమేష్, తూడి శ్రీకాంత్, ఉర్సు సాయిరాం, జూపాక పూర్ణచందర్, ఎండీ అస్లాం, సాదినేని లోకేష్ నాయుడు, బన్న నవీన్‌కుమార్, చంద్రకాంత్, సతీష్ చంద్ర, అజీత్ కుమార్, బొమ్మకంటి రాజు, అనీల్‌కుమార్, వినోదనకుమార్‌లు చేరారు. వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మల్లంపాటి ప్రభాకర్, దొడ్డి నిర్మల, సంగం చందర్, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, కాదాసి కుమారస్వామి ఉదయ్‌కుమార్, దాసరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## అప్రజాస్వామికం...కక్షపూరిత చర్య

ములకలపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీలోక్ సభ సభ్యత్వాన్ని రద్దుచేయడం అప్రజాస్వామికమని, ఖచ్చితంగా ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యనని సీనియర్ రచయిత ఎండీ ఉస్మాన్‌ఖాన్ అన్నారు. మోడీ తన వ్యక్తిగత, రాజకీయ ఆధిపత్యం కోసం కక్షపూరిత విధానాలతో అత్యున్నత ప్రజాస్వామ్య వేదికను పావుగా వాడుకోవడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. రాహుల్ అనర్హతను రద్దుచేయాలని, న్యాయవ్యవస్థ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. ప్రతిపక్షమే ఉండకూడదనుకోవడం మోడీ నియంతృత్వానికి నిదర్శనమన్నారు.

## నేడు ఉచిత వైద్యశిబిరం

ములకలపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :

మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామంలో పాల్వంచకు చెందిన గౌరీ ఆసుపత్రి వైద్యులు సోమరాజు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో అన్నిరకాల వ్యాధులకు, గర్భిణులు, పెద్దలు, చిన్నారులు అందరికీ వైద్యపరీక్షలు చేయబడతాయని, బీపీ, షుగర్, ఆస్తమా, థైరాయిడ్, జనరల్ కేసులు కూడా పరీక్షించబడతాయని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో నలుగురు వైద్యులు, 30 మంది వైద్యసిబ్బంది పాల్గొంటారని, ఆదివారం మధ్యాహ్నం 1 గంటనుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని, ములకలపల్లి మండల పరిసర ప్రాంత ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎఫ్‌బీవో సత్యం కుటుంబానికి ఆర్థిక సాయం

లక్ష్మీదేవిపల్లి, మార్చి 25 - ప్రభాతవార్త:

దివంగత ఎఫ్‌బీవో ముడిగా సత్యం కుటుంబ సభ్యులకు రూ.1.41 లక్షల చెక్కును జిల్లా సీసీఎఫ్ భీమా నాయక్, భద్రాద్రి డీఎఫ్‌వో లక్ష్మణ్ రంజిత్ నాయక్‌ల చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. వారి కుటుంబ సభ్యులకు త్వరితగతిన రావాల్సిన బెనిఫిట్స్ అన్ని విధాలుగా అందిస్తామని గౌరవ అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శోభన్, గోవిందు, రామకృష్ణ, ఎర్రయ్య, కిషన్‌లు పాల్గొన్నారు.



# పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మీ ఒక వరం

**- ఎమ్మెల్యే**

**వనమా వెంకటేశ్వరరావు**



కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, తహసీల్దార్ శర్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

*కొత్తగూడెం, మార్చి 25 - (ప్రభాతవార్త):* పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మీ పథకం ఒక వరం అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో సుమారు 79 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్న అని, పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మీ పథకం ఒక వరం అని అన్నారు. ఈ

## ఉత్తమ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులను సన్మానించిన కలెక్టర్

*చుంచుపల్లి, మార్చి 25 - (ప్రభాతవార్త):*



నేషనల్ పంచాయతీ అవార్డ్స్ 2021-22 సంవత్సరానికి సంబంధించినటువంటి జాతీయ పంచాయతీ పురస్కారాలు ఐడీవోసీ సమావేశ మందిరంలో కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా జిల్లా స్థాయి అవార్డులను అందించారు. ఈ అవార్డులకు గాను చుంచుపల్లి మండలం నుంచి పలు విభాగాల్లో గౌతంపూర్ పంచాయతీ, అంబేద్కర్‌నగర్ పంచాయతీలు ప్రథమ స్థానాల్లో నిలిచాయి. సర్పంచ్‌లు పొడియం సుజాత్, ఇస్లావత్ జగదాంబలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీపీవో రమాకాంత్, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, ఎంపీపీ బాదావత్ శాంతి, ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కోర్టు ధిక్కరణ కేసులో ఐటీడీఏ ఏపీవో డేవిడ్‌రాజుకు హైకోర్టు నోటీసులు

*కొత్తగూడెం లీగల్, మార్చి 25 - (ప్రభాతవార్త):* పార్ట్‌టైం అధ్యాపకుని ఉద్యోగ నియామకం చేయడం గురించి గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవిదేవి 29.8.2022 నాడు డబ్ల్యూపీ నంబర్ 33658/2022 ఉత్తర్వులను అమలు చేయనందుకు ఇంచార్జి ఆర్‌సీవోగా విధులు నిర్వహిస్తున్న ఏపీవో డేవిడ్ రాజుకు హైకోర్టు ఆదేశాలను ధిక్కరించినందుకుగాను కోర్టు ధిక్కరణ కేసు నమోదు అయింది. దీనికి గాను ఏపీవో డేవిడ్‌రాజు ఈ నెల 31వ తేదీన కోర్టుకు హాజరుకావాలని హైకోర్టు నుంచి నోటీసులు ఇచ్చారు.

## దేశ చరిత్రలో చీకటి రోజు

**- రాహుల్‌గాంధీపై అనర్హత వేటు రాజకీయ కక్ష సాధింపే**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్**

*పాల్వంచ టౌన్, మార్చి 25 - (ప్రభాతవార్త):* రాహుల్ గాంధీపై పార్లమెంట్ నుంచి బహిష్కరణ వేటు వేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శనివారం పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లోని వజ్ర హోటల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటి రోజు ఇది మోడీ దురహంకారానికి నియంతృత్వానికి పరాకాష్ట మోడీ పాలన ఎమర్జెన్సీని మించిపోయిందని అన్నారు. దగాకోరుల కోసం ప్రతిపక్ష నేతలపై అనర్హత వేటు వేసి మోడీ పతాకానిక కొనితెచ్చుకుంటున్నారని అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వం అనర్హత వేటు వేయడం బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం పిరికిపంద చర్య అని అన్నారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలు, నాయకులు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపా శ్రీను, షఫీ, హెచ్ మధు, భూక్యా గిరిప్రసాద్, గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ నియంతృత్వానికి దురహంకారానికి పరాకాష్ట

**- కేంద్ర ప్రభుత్వ చర్యను ప్రజా సామ్యవాదులంతా ఖండించాలి**

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**



*కొత్తగూడెం టౌన్, మార్చి 25 - (ప్రభాతవార్త):* దేశ చరిత్రలోనే చీకటి రోజు అని, మోడీ నియంతృత్వానికి దురహంకారానికి పరాకాష్ట అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని రైటర్‌బస్తీలో ఉన్న జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రశ్నించే గొంతును నొక్కుతున్న మోడీ అని, కేంద్ర ప్రభుత్వ చర్యను ప్రజా సామ్యవాదులంతా ఖండించాలని, తక్షణం అనర్హతా వేటు ఎత్తివేయాలని అన్నారు. రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రను చూసి మోడీకి భయం పట్టుకుందని, అందుకే ఇంతటి నీచమైన చర్యకు పాల్పడ్డారని, గతంలో సీఎం స్థాయిలో ఉండి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ కుటుంబాల మీద చేసిన వ్యాఖ్యలు మోడీకి గురుతనకు రాలేదా అని, ఇలా అనర్హత వేటు వేసుకుంటూ పోతే ముందుకు బీజేపీ వారిపైనా వేయాల్సి వస్తుందన్నారు. భారత్ జోడో ద్వారా ప్రజల్లో రాహుల్‌గాంధీకి వస్తున్న ప్రజాధారణ చూసి యాత్రలో ప్రజల ద్వారా తెలుసుకున్న సమస్యలను పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ మోడీని ఎండగడతారని భావించి ఇటువంటి హేయమైన చర్య పాల్పడ్డారని ధ్వజమెత్తారు. రాహుల్‌గాంధీ మోడీ అదానీ చీకటి ఒప్పందంపై మాట్లాడి పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేయడం మోడీకి కంటిమీద కునుకు లేకుండా చేశాయని, రాజకీయ ప్రసంగాలపై కేసులు పెట్టి అనర్హత వేటు వేయడం సరైంది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి మల్లికార్జున్, సకినాల వెంకటేశ్వరరావు, ఆంతోటి పాల్, వల్లపు వెంకటేశ్వర్లు, కల్లేపల్లి రాజా, జలీల్, కొప్పుల రమేష్, సైమన్, కలిపాక సత్యనారాయణ, రాంమూర్తి, ఫైజుద్దీన్, భూక్యా శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.




## మాలమహానాడు పట్టణ కమిటీ ఎన్నిక

*కొత్తగూడెం టౌన్, మార్చి 25 - (ప్రభాతవార్త):*





మాలమహానాడు జిల్లా కార్యాలయంలో శనివారం కొత్తగూడెం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. టౌన్ అధ్యక్షుడిగా గిద్ద శ్యాంకుమార్, ఉపాధ్యక్షుడు జూపాక రామకృష్ణలను కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షుడు గుడివాడ రాము నియామక పత్రాలు అందించారు. తమపై నమ్మకంతో పట్టణ అధ్యక్ష, ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో మాల మహానాడు బలోపేతానికి, డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. పడిగిపల్లి శ్రీకాంత్, సల్లం శంకర్, దాసరి అశోక్, సతీష్, రమేష్, శివ పాల్గొన్నారు.

## జయశంకర్ గ్రౌండ్‌ను పరిశీలించిన ఎస్ఓటు జీఎం

*కొత్తగూడెం, మార్చి 25 - (ప్రభాతవార్త):*



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని గౌతంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌ను ఏరియా ఎస్ఓటు జీఎం శ్రీరమేష్, ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పరిశీలించారు. గ్రౌండ్‌కు సంబంధించిన ఇంటర్నల్ పనులు, ఏ విధంగా జరుగుతున్నాయి, ఎక్కడ వరకు వచ్చాయని పరిశీలించారు. దానికి కావాల్సిన మౌలిక వసతులు కానీ, ఇంకా కావాల్సిన వసతులు ఏమైనా ఉన్నాయా అని చూశారు. పిట్ సెక్రటరీ శేఖర్‌బాబు, కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, రుద్రంపూర్ వాసులు, రుద్రంపూర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పోషణపక్షంపై బాలికలకు అవగాహన సదస్సు

*ఇల్లెందు రూరల్, మార్చి 25 - (ప్రభాతవార్త):* ఇల్లెందు మండలంలోని సుదిమళ్ల గురుకుల పాఠశాలలో సీడీపీవో లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ... విద్యార్థినులకు రక్తహీనత వల్ల ఎంతోమంది ఇబ్బందులకు అనారోగ్యానికి గురి అవుతున్నారు. ముఖ్యంగా తీసుకోవాల్సినటువంటి పోషకాలు చిరుధాన్యాల నుంచే లభిస్తాయని తెలియజేశారు. కొర్రలు, సామలు, అంటు కొర్రలు, అరికెలు అనేటటువంటి చిరుధాన్యాలు ఉన్నాయి. వీటిలో ఎంతో ఉపయోగకరమైన పోషకాలు లభిస్తాయి. అరికెలు చూసుకుంటే మన పూర్వీకులు ఎంతో పోషక విలువలను కూడి ఉన్నాయని, వాటిని ఆహారంగా తీసుకునే వారని, ఉన్నటువంటి అరికెలు ఈ రోజుల్లో దొరకడం చాలా కష్టంగా మారిందని అన్నారు. అరికెల్లో ఉన్నటువంటి పోషకాలు చాలా బలమైనవని, ముఖ్యంగా స్త్రీల విషయానికొచ్చి ఆరోగ్యం రక్తహీనతలు చాలామందికి షుగర్ వాపులపై పూత రాకుండా వీటిని మన పూర్వీకులు స్వీకరించేవారని, వీటిలో ఎన్నో పోషకాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ జ్యోతి, ఉపాధ్యాయులు రామకళ, అరుణ పాల్గొన్నారు.



# శ్రీరామనవమి ఏర్పాట్లపై ఈ నెల 28న మాక్‌డ్రిల్

-సెక్టారులలో భక్తులకు ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు
-భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు
-విద్యుత్ అంతరాయం రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి
-పార్కింగ్ స్థలాలు తెలుసుకోవడానికి వీలుగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలి
-జిల్లా కలెక్టర్ అనుదీప్



భద్రాచలం, ప్రభాతవార్త :
శ్రీరామనవమి, మహాపట్టాభిషేక మహోత్సవాలు నిర్వహణ ఏర్పాట్లపై ఈనెల 28వ తేదీన మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. శనివారం నవమి, మహాపట్టాభిషేకం మహోత్సవ ఏర్పాట్లను మిథిలా స్టేడియంలో అన్ని శాఖల అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సెక్టార్లను పరిశీలించారు. వివిఐపిలు, వీఐపీలు జ్యుడిషరీ, భక్తుల సౌకర్యార్థం స్టేడియాన్ని 26 సెక్టార్లుగా విభజించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సెక్టారులో భక్తులకు ఇబ్బందులు రాకుండా పర్యవేక్షణకు ప్రతి సెక్టారుకు జిల్లా అధికారిని ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. భక్తులు వేడుకలు వీక్షించడానికి వీలుగా అన్ని సెక్టార్లలలో ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేయాలని, ప్రతి సెక్టారులో మంచినీరు, మజ్జిగ సరఫరా చేయు విధంగా చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భక్తులు సెక్టార్‌లోకి వచ్చినప్పటి నుండి సెక్టార్ నుండి క్షేమంగా బయటకు వెళ్లే వరకు ప్రత్యక అధికారులదే బాధ్యతని ఆయన సూచించారు. భక్తుల సౌకర్యార్థం సెక్టార్లలో ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. సేవల కొరకు స్వచ్ఛంద సంస్థల సేవలను కూడా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. సెక్టార్ అధికారులు ఉదయం 5 గంటలకే సెక్టార్లకు చేరుకోవాలని ఆయన తెలిపారు. కళ్యాణం తదుపరి సెక్టార్ నుండి భక్తులు క్రమ పద్ధతిలో వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రతి భక్తునికి తలంబ్రాలు అందించాలనే ఉద్దేశ్యంతో 70 తలంబ్రాల కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక ప్రసాదాలు కౌంటర్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి సెక్టారులో అగ్ని ప్రమాదాలు జరగకుండా నియంత్రణ చేసేందుకు అగ్ని మాపక పరికరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. అత్యవసర వైద్య సేవలకు అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలని చెప్పారు. భద్రాచలం విచ్చేయు భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్‌ఓను ఆదేశించారు. మరుగుదొడ్లు, స్నానాలు చయు గదుల సమాచారం భక్తులు తెలుసుకోవడానికి వీలుగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులు సలహాలు సూచనలు కొరకు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 08743 232444 నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. హోటలలో ఆహార పదార్థాలకు ధరలు నిర్ణయించి, బోర్డులు ఏర్పాటు చేపించాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని చెప్పారు. భక్తులు వాహనాలు పార్కింగ్ స్థలాలు తెలుసుకోవడానికి వీలుగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎస్పీ పరితోష్ పంకజ్, డిపిఓ రమాకాంత్, ఉద్యాన అధికారి మరియున్న, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులపై కందాళ వ్యాఖ్యలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి..)



పాలేరులో తానే పోటీచేస్తానని, వార్ వన్‌సైడ్ అని కందాళ ప్రకటించారు. కానీ ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టులు ఎటు ఉంటే అటే విసయాలు వచ్చాయని నున్నా గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక జరిగిన రెండు ఎన్నికల్లో కూడా కమ్యూనిస్టులతో కలిసి పనిచేసి వారే గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో కూడా కమ్యూనిస్టుల మద్దతుతోనే కందాళ ఉపేందర్ రెడ్డి గెలిచిన విషయాన్ని మర్చి పోకూడదన్నారు. కంధాల చేసిన ఇటువంటి వ్యాఖ్యలు బీజేపికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు, బీఆర్‌ఎస్ కలిసి చేసే పోరాటానికి ఆటంకమవుతాయని అన్నారు. దేశవ్యాప్తంగా బీజేపి మతతత్వ, కార్పొరేటు అనుకూల విధానాలను ఎండగడుతూ ఖమ్మం జిల్లాలో 5 రోజులు సాగిన సీపీఎం జనచైతన్య యాత్రకు విశేష స్పందన లభించిందని, 13 కేంద్రాల్లో బహిరంగ సభలకు వేలాదిగా ప్రజలు హాజరైనారని, సీపీఐ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున సంఘీభావం తెలపగా ప్రజలు గ్రామ గ్రామాల ఘనంగా స్వాగతించారన్నారు. పాలేరులో స్వయంగా కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారని, యాత్రకు మంచి స్పందన వచ్చిందన్నారు. పొత్తుల గురించి మీడియాలో, ప్రజల్లో జరుగుతున్న చర్చలకు సమాధానంగా సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కేసిఆర్ ఎన్నికల్లో కూడా కమ్యూనిస్టులతో కలిసి పనిచేస్తామన్నాడని, ఎన్నికలు వచ్చినపుడు ఏ సీటు ఎవరికి అనేది నిర్ణయించుకోవచ్చని, మాకు బలం ఉన్న చోట సీట్లు అడుగుతామని, పాలేరు కూడా అడిగే అవకాశముందన్నారు. సీటు ఎవరికి వచ్చినా కలిసి ఐక్యంగా గెలిపంచుకుందామని, ఒకవేళ బీఆర్‌ఎస్‌కి వస్తే తానే గ్రామ గ్రామాన తిరిగి ప్రచారం చేసి గెలిపిస్తానని తమ్మినేని చెప్పిన విషయాన్ని నున్నా గుర్తుచేశారు.

# అభివృద్ధిలో మావి మాటలు తక్కువ చేతలెక్కువ

మధిర, మార్చి25ప్రభాతవార్త

జిల్లాలో అన్ని ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా తాము ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తూ అభివృద్ధిలో అగ్రబాగాన నిలుస్తున్నామని, తాము చేసేది ఎక్కువ మాటలు తక్కువ అనే విధానంలో ముందుకుసాగుతున్నామని రాష్ట్ర రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శనివారం మధిరలో కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, మరికొన్ని పనుల భూమిపూజల కార్యక్రమాలలో ఎంపి నామానాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతామధు, సీడ్స్ .కా. ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు, డిసిసిబి ఛైర్మన్ కూరాకులనాగభూషణం, నలమలవెంకటేశ్వరరావు, డిసిఎంఎస్‌ఛైర్మన్ రాయలశేషగిరిరావు తదితరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ అధ్యక్షతన పట్టణంలోని టివిఎం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బహిరంగసభలో పువ్వాడ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఖమ్మం జిల్లా సమగ్రాభివృద్ధికి సిఎం కెసిఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి అనిర్వచనీయమైందన్నారు. జిల్లా కేంద్రంతో పాటుగా మధిర మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను చేయించడంలో మంత్రిగా తాను ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సుమారు రూ.100కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పట్టణాన్ని సుందరీకరణతో పాటు పర్యాటకంగా, ప్రజలకు అవసరమైన మౌళికవసతుల కల్పనకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మధిర నియోజకవర్గంపై సిఎంకెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల ప్రత్యేక దృష్టినేపథ్యంలో తన దృష్టికి నియోజకవర్గ బాధ్యునిగా ఉన్న జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ తీసుకువచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి, అభివృద్ధి సంక్షేమపథకాలకోసం నిధుల కేటాయింపుచేయడం జరుగుతోందన్నారు. అకాలవర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని అదుకునేందుకు తాను రైతులకు ఇచ్చిన హామీ మేరకు సిఎందృష్టికి తీసుకువెళ్ళడమే కాకుండా మూడురోజుల్లో ఆయననే స్వయంగా బోనకల్ మండలంలోని రైతులవద్దకు తీసుకువచ్చి పరిహారాన్ని అందించేందుకు కృషిచేసామన్నారు. ప్రజల సమస్యలను, అభివృద్దిని, సంక్షేమపథకాలను అందిస్తున్న సిఎం కెసిఆర్‌కు బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని, తద్వారా మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం కలుగుతుందని ప్రజలను కోరారు. రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీల నాయకులు సిఎం కెసిఆర్‌ను, మంత్రి కెటిఆర్‌ను విమర్శిస్తే మైలేజి పెరుగుతుందని అనుకుంటున్నారని బిజెపి, కాంగ్రెస్ పార్టీల రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్, రేవంత్‌రెడ్డిలను ఉదహరిస్తూ పేర్కొన్న ఆయన, బిజెపి పాలిత ప్రాంతాలలో ఎక్కడా మనరాష్ట్రంలో అమలౌతున్న సంక్షేమపథకాలు లేవన్నారు. స్వయానా ప్రధాని మోడిస్వంతరాష్ట్రంలో జరిగిన లీకేజీలు, స్కాములపై, ఆదానితో ఉన్న సంబంధాలపై మాట్లాడితే బాగుంటుందని అన్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాలను గొంతునొక్కేవిధంగా దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారని, కాంగ్రెస్‌పార్టీ ఎంపి రాహుల్‌గాంధీపై కోర్టు తీర్పుఅమలుకాకుండానే అనర్హత వేటువేయడం దుర్మార్గమైన పరిస్థితులకు నిదర్శనమన్నారు. రాబోయే కాలంలో ఎయిర్‌పోర్ట్‌లు, సీపోర్టులు అన్నీ అదానీ ఆధీనంలోనే ఉండనున్నాయని, లాబాల్లో ఉన్న సింగరేణికి బొగ్గుబావులను కేటాయించకుండా అదానీసంస్థలకు కేటాయిస్తున్నారని, తెలంగాణాకు రావాల్సిన నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నా మాట్లాడని బిజెపి నాయకులు కెసిఆర్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. తల్లిపాలుతాగి రొమ్ముగుద్దిన వాడి చందంగా జిల్లాలో ఓ నాయకుడు కెసిఆర్‌ను గద్దెదించడమే తన లక్ష్యంఅంటూ ఆత్మీయసమ్మేళనాలు చేస్తున్నాడని, తనకు పార్టీ ఏమిచేసిందో, సిఎం ఎలా చూసుకున్నాడో మరిచిపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నామని మాజీ ఎంపి పొంగులేటిపై పరోక్షంగా పేర్కొన్నారు. సదరునాయకుడు ఎందుకు విషం కక్కుతున్నాడో, ఎందుకు తూలనాడుతున్నాడో తెలియదన్నారు. నమ్ముకున్న జెండాను కాదని వేరేవారికి అంటకాగే చర్యలు చేసి అభ్యర్థుల ఓటమికి కారణమైన వారు ఎన్ని విమర్శలు చేసుకున్నా ప్రజలు విశ్వసించరని, జిల్లాలో ఉన్న వారంఅందరం గట్టిగానే ఉన్నామని, రానున్న ఎన్నికల్లో పదిస్థానాల్లో గెలిచి కెసిఆర్‌కు కానుకగా ఇస్తామన్నారు.

బ్రిటీష్‌పాలన కంటే ఘోరంగా మోడిపాలన-నామా : దేశంలో ప్రజాస్వామ్యానికి విలువలేకుండా పోయిందని, బ్రిటీష్‌పాలన కంటే ఘోరమైన పాలన ప్రధాని మోడీ చేస్తున్నారని ఖమ్మంఎంపి నామానాగేశ్వరరావు అన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో జరుగని అభివృద్ధి సంక్షేమపథకాలు రాష్ట్రంలో జరుగుతున్నాయని, ఈవిషయాన్ని పార్లమెంట్‌లో అనేకమార్లు తెలిపానన్నారు. పార్లమెంట్‌లో ప్రజాసమస్యలపై మాట్లాడే అవకాశమే లేకుండా చేస్తున్నారని, ప్రశ్నించే వారిపై అక్రమకేసులను, ఇడి, సిబిఐ లతో దాడులు చేస్తున్నారన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో గ్రామగ్రామన జరిగిన అభివృద్దిని ప్రజల్లో తీసుకువెళ్ళి రానున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవశ్యకతను గుర్తించాలని పార్టీశ్రేణులకు ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షుడు తాతామధు దిశానిర్దేశనం చేసారు. మూడుసార్లు గెలిపించిన ప్రజలను, రైతులను వారి సమస్యలను పట్టించుకోకుండా స్థానిక ఎమ్మెల్యే వేరే జిల్లాలలో పర్యటిస్తున్నాడని, స్వయంగా రైతుల వద్దకు సిఎం వచ్చినా కనీసం కనిపించని ఎమ్మెల్యే మనకు కావాల్నా అనేది ప్రజలు ఆలోచించుకోవాలని జడ్పీఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ కోరారు. మధిరను అభివృద్ధిచేసుకునే అవకాశాన్ని తనకు కల్పించి తోడ్పాటు, సహకారాన్ని అందిస్తున్న సిఎం, కెటిఆర్, మంత్రిపువ్వాడ, ఎంపినామాలకు మున్సిపల్‌ఛైర్‌పర్సన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఐదుమండలాలకు చెందిన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు హాజరయ్యారు.



## రాష్ట్రానికి 19 అవార్డులు దక్కడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం: మంత్రి పువ్వాడ

### - అవార్డు గ్రహీతలకు అభినందనలు.. సత్కారాలు

ఖమ్మం, మార్చి 25 (ప్రభాతవార్త): జాతీయ పంచాయతీ అవార్డులు 20లో రాష్ట్రానికి 19 అవార్డులు దక్కడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఐడీఓసీలోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయిలో జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులు పొందిన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులకు జరిగిన అభినందన, సత్కార కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 9 సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెంది రూపురేఖలు మారయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే దానికి మ్యాచింగ్ గ్రాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్నట్లు, మేజర్ గ్రామ పంచాయతీలకు 10 కోట్ల రూపాయల చొప్పున నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. మంజూరు నిధులతో గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతున్నాయని, పల్లె ప్రగతి కార్యక్రమం క్రింద ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డ్‌లు, రైతు వేదికల నిర్మాణాలు చేసుకున్నట్లు ఆయన అన్నారు. అదేవిధంగా పల్లె ప్రగతి అమల్లో జిల్లా మూడవస్థానంలో ఉందని, గ్రామాలు బాగున్నాయని, అందుకే వ్యాధులు తగ్గుముఖం పట్టాయని, స్వచ్ఛ సర్వేక్షన్‌లో దేశంలోనే మన




రాష్ట్రం, మన జిల్లాకే అవార్డులు వచ్చాయన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో జిల్లా మొదటిస్థానంలో ఉందని, అవార్డులు రానివారు వచ్చిన వారి నుండి స్ఫూర్తి పొంది ఇంకా మెరుగ్గా పనిచేయాలని సూచించారు.

కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ పల్లెలు గర్వించే విధంగా అభివృద్ధి చెందాయని అన్నారు. సిబ్బందికి వేతనాలకు కష్టంగా ఉండేదని, ఇప్పుడు ప్రతి గ్రామ పంచాయతీలో ట్రాక్టర్, ట్యాంకర్, అన్ని మౌళిక సదుపాయాలతో పరిపుష్టంగా ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలు చేసిన అత్యుత్తమ పనిని గుర్తించడానికి, పనిని మెరుగు పరచడానికి భారత ప్రభుత్వంలోని పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ద్వారా ప్రతి సంవత్సరం అందజేయడం జరుగుతుందన్నారు. పేదరికం లేని మెరుగైన జీవనోపాధి గల గ్రామం, ఆరోగ్యకరమైన గ్రామం, పిల్లల స్నేహపూర్వక గ్రామం, నీరు సరిపడా గల గ్రామం, స్వచ్ఛమైన పచ్చని గ్రామం, స్వయం సమృద్ధిగా మౌళిక సదుపాయాలు గల గ్రామం, సామాజికంగా సురక్షితమైన న్యాయమైన గ్రామం, సుపరిపాలనతో కూడిన గ్రామం, మహిళా స్నేహపూర్వక గ్రామం తదితర విభాగాల్లో మెరుగ్గా ఉన్న గ్రామాలను ఎంపిక చేసి అవార్డులు ఇస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ.. తెలంగాణ గ్రామాలు భారతదేశానికి రోల్ మోడల్స్‌గా ఉండడం గర్వించదగిన విషయమన్నారు. సర్పంచ్‌లు గ్రామాభివృద్ధికి చాలా కృషి చేయాలని, గతం కంటే గ్రామాల్లో చైతన్యం పెరిగిందని, తొమ్మిది విభాగాల్లో జిల్లాకు చెందిన గ్రామ పంచాయతీలు మొదటిస్థానంలో నిలవాలని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. గతంలో సర్పంచులు ప్రజలతో ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు సర్పంచ్‌లు పొగడ బడుతున్నారని అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, వైకుంఠదామాలు తదితర అన్ని సదుపాయాల కల్పన జరిగిందని, ప్రజల సహకారంతో గ్రామాలు ప్లాస్టిక్ ఫ్రీ గ్రామాలుగా రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, జెడ్పీ సీఈవో అప్పారావు, జిల్లా అధికారులు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా సికిల్‌సెలెమియా వ్యాధిని అరికట్టాలి: ఐఆర్‌సీఎస్

భద్రాచలం (ప్రభాతవార్త): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంను ఎన్ఆర్ఐ ప్రవాస భారతీయ వాసవీ సంఘం యూఎస్ఏ వారి అధ్యక్షులు పందిరి శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధితో బాధపడుతున్న 75 మంది బాధితులకు పౌష్టిక ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ.. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పుట్టుకతో వచ్చే రక్తహీనత వ్యాధి, తలసీమియా, సికిల్ సెలెమియా వ్యాధి ఎక్కువగా ఉన్నదని ఈ వ్యాధితో బాధపడుతున్న వారికి క్రమపద్ధతిలో వ్యాధి తీవ్రతను బట్టి రక్తం నెలకొకసారి, మూడు నెలలకొకసారి, తొమ్మిది నెలలకొకసారి ఎక్కించుట అవసరమని తెలిపారు. ఈ వ్యాధిని అరికట్టుటకు ఆశ్రమ స్కూల్స్‌లో, మారుమూల గిరిజన ప్రాంతాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించుటకు రూ.2.25లక్షల విలువ గల వ్యాధి నిర్ధారణ పరికరాలు అందజేయాల్సిందిగా ఎన్ఆర్ఐ అధ్యక్షులు పందిరి శ్రీనివాసరావుని కోరగా, వారు స్వచ్ఛంద సంస్థలను అభినందిస్తూ వ్యాధి నిర్ధారణ పరికరాలు అందించుటకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.శ్రీనివాసరావు టిబి కంట్రోల్ ఆఫీసర్, దేశంలో టిబి నివారణ కార్యక్రమంలో సిల్వర్ మెడల్ వచ్చినందుకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.సూర్యనారాయణ, జి.రాజారెడ్డి, చారుగుళ్ళ శ్రీనివాసరావు, ఎస్ఎన్ఎస్ రామారావు, పి.దేశప్ప, గోళ్ళ భూపాతిరావు, డాక్టర్ వై.భానుప్రసాద్, సిద్దారెడ్డి, బి.వెంకటరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐటీలో 'పాముల పర్తి' చే ఆయుర్వేద వైద్య శిబిరం

### - చెడు అలవాట్లు.. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి

### - అడీషనల్ కలెక్టర్ మధుసూదన్

ఖమ్మం, మార్చి 25 (ప్రభాతవార్త): ఖమ్మం ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్‌కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ పాములపర్తి రామారావు అతిథిగా హాజరై విద్యార్థులకు ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించి అధ్యాపకులకు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా పలు వ్యాధులపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఆహారం తీసుకొనే విషయంలో ఇప్పటి నుండే క్రమశిక్షణతో ఉండాలన్నారు. సాత్విక ఆహారం తీసుకుంటూ కూరగాయలు, పండ్లు రోజువారీగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అనంతరం అడీషనల్ కలెక్టర్



మధుసూదన్ మాట్లాడుతూ.. శరీరానికి పనికివచ్చే ప్రోటీన్లు, విటమిన్లు వున్న ఆహారాన్ని తీసుకొనేలా ప్రణాళికను రూపొందించుకొని జీవితం సాగించాలని, చెడు అలవాట్లకు, జంక్‌ఫుడ్ కు దూరంగా ఉండాలని వివరించారు. దీనివలన ఎటువంటి రోగాల బారిన పడకుండా ఆరోగ్య కరమైన జీవితాన్ని కొనసాగించ వచ్చన్నారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంలో తమ కళాశాల అగ్రభాగాన ఉంటుందని, దీనికి అధ్యాపకులు సహాయ సహకారాలు, తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని తెలిపారు. అనంతరం అతిథులను కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శైలజ, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్లు ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ జి. సుభాష్ చందర్, జె. రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.




## పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

### - ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

### - అట్టహాసంగా రెజొనెన్స్ ఇన్ఫో వార్షికోత్సవ వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, మార్చి 25 (ప్రభాతవార్త): రెజొనెన్స్ వీడీవోస్ కాలనీ ఇన్ఫో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. శనివారం సాయిప్రభాత్ నగర్ చర్లపల్లి గార్డెన్‌లో జరిగిన ఈ వార్షికోత్సవ వేడుకలకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం జరిగిన



వేడుకల్లో ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులే భగవంతుని రూపాలని, తల్లిదండ్రులు ఎంత గొప్పస్థాయిలో ఉన్న కొంత సమయాన్ని పిల్లలతో కేటాయించాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల కలిగి ఏకాగ్రతతో దేనినైనా సాధించవచ్చుననే పట్టుదలతో ఉండాలని కోరారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, మంచి మార్కులతో తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. విద్యార్థులు తరగతి గది నుంచే పట్టుదలతో విద్యను అభ్యసించాలని, క్రమశిక్షణతో మెలగాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల అడుగుజాడల్లో నడవాలని, అప్పుడే మంచి భవిష్యత్ ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా రెజొనెన్స్ డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్ర కుమార్, కొండా శ్రీధర్‌రావు, నీలిమలు మాట్లాడారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించకూడదని అన్నారు. విలువలతో కూడిన విద్యను అందించడంలో రెజొనెన్స్ విద్యాసంస్థలు ముందు వరుసలో ఉంటాయని అన్నారు. పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటపాటలతో అన్ని రంగాల్లో ముందుండాలని, నిజాయితీతో కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత ఆధ్వర్యంలో పోషణ పక్వాడ

ఖమ్మం, మార్చి 25 (ప్రభాతవార్త): నగరంలోని రమణగుట్ట, రాపర్తి నగర్, ఎన్నెస్పీ క్యాంపు 2 అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ద్వారకా నగర్ సూపర్ వైజర్ సునీత మాట్లాడుతూ.. చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు ద్వారా వచ్చే పోషకాలు శరీరానికి మంచి శక్తిని ఇస్తాయని తెలిపారు. నేటి రోజుల్లో రక్తహీనత బారిన పడే కిషోర బాలికలు యుక్త వయస్సు సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. దీనికి కారణం శరీరానికి సరైన పోషకాలు అందకపోవడమేనని, ప్రతి ఒక్కరూ మంచి పోషకాహారం తీసుకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వుంటాయని సూచించారు. అనంతరం బాలికలకు జొన్న, రాగి, సజ్జలతో తయారు చేసిన లడ్డూలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పి. స్వరాజ్యం, నాగమణి, జ్యోతి, విజయలక్ష్మీ, ఆయాలు సావిత్రి, రాజ్యం, వనమ్మ, ఉమ, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.




# సర్ఫేస్ జనరల్ మజ్దూర్ వేకెన్సీలు భర్తీ చేయాలి

## -మణుగూరు ఏరియాలో

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఖాళీగా ఉన్న సర్ఫేస్ జనరల్ మజ్దూర్ వేకెన్సీలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శనివారం స్థానిక జీఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి పలు డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ మాట్లాడుతూ ఏరియాలో అన్ని మైన్లు,



డిపార్టుమెంట్లలో సుమారు 200 మందికిపైగా జనరల్ మజ్దూర్‌లు డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఆయా గనులు, డిపార్టుమెంట్లలో పని చేసే వారందనికి సర్ఫేస్ జనరల్ మజ్దూర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎక్కడ పని చేసే వారికి అక్కడే పోస్టింగ్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల నాగరాజు, గంగాదర్‌రావు, శ్రీనివాసరావు, రవికుమార్, సుధాకర్, సురేందర్, లింగమూర్తి, యోహాన్, అహ్మద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25:*



ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ఇటీవల మణుగూరు మండలం బొంబాయి కాలనీలో మేరెడ్డి శేఖర్‌రెడ్డి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్ని రకాలుగా అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత, మణుగూరు వైస్ ఎంపీపీ కేవీ రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నీలకంఠేశ్వరుడి హుండీ లెక్కింపు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25:*



మణుగూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తులు సమర్పించిన కానుకల హుండీలను శనివారం దేవాదాయ, దర్మాదాయశాఖ అధికారులు లెక్కించారు. ఈ హుండీల ద్వారా రూ.1,26,352 ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో బేల్ సింగ్, జి.సుదర్శన్, మల్లీడి లాలయ్య, మల్లీడి భాస్కర్‌రావు, ఆలయ అర్చకులు, సిబ్బంది, సేవా సమితి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరావు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25:*

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును కరకగూడెం మండలం కుర్నవల్లి గ్రామంలోని తన నివాసంలో శనివారం మణుగూరు మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు కలిసారు. ఇటీవల మణుగూరు మున్సిపల్ కమిషనర్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మర్యాదపూర్వకంగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు.



## ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25:*



కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతు ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ ర్యాలీ జయప్రదం చేయాలని సీఐటీయూ సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు అన్నారు. ఆయన శనివారం స్థానిక శ్రామిక భవన్ సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సుమారు 15 డిమాండ్లతో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేందుకు ఛలో ఢిల్లీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీఎంయూ ప్రసాద్, నర్సింహారావు, రాజు, పద్మ, నాగలక్ష్మి, గౌరి, నాగేశ్వరరావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులకు ఘన సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25:*



మణుగూరు మండలంలో వివిధ కేటగిరిలో ఉత్తమ పంచాయతీ అవార్డు పొందిన పలువురు సర్పంచులు, కార్యదర్శులను మణుగూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేసినట్లు ఎంపీడీవో వీరబాబు శనివారం తెలిపారు. మండలంలోని తోగ్గూడెం, ముత్యాలమ్మనగర్, కట్టు మల్లారం, లంక మల్లారం, తిర్లాపురం, రామానుజవరం, పగిడేరు, బుగ్గ, కూనవరం, సాంబాయిగూడెం, విప్పల సింగారం సర్పంచులను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ప్రత్యేక అధికారి రమాదేవి, వైస్ ఎంపీపీ కేవీరావు, ఎంపీవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సాధనతోనే నైపుణ్యం

## -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25:*




నిత్య సాధనతోనే నైపుణ్యం పెరుగుతుందని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించిన సింగరేణి కాలరీస్ వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందన్నారు. ఏరియా క్రీడాకారులు బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా క్రీడారంగాల్లోనూ అగ్రభాగాన నిలవాలన్నారు. కోల్ ఇండియా స్థాయిలో మరిన్ని బహుమతులు సాధించి ఏరియాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అనంతరం క్రీడా, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఏరియా అధికారులు డి.లలిత్‌కుమార్, డి.వెంకటేశ్వర్లు, ఎస్.రమేష్, రాముడు, రామేశ్వరరావు, అవినాష్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, డి.వీరభద్రయ్య, అబ్దుల్ రవూఫ్, సాగం పాల్గొన్నారు.

## మచ్చా శ్రీనివాస్‌పై దాడికి ఖండన

*ములకలపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :*

మచ్చా శ్రీనివాసరావు సొంత డబ్బులతో రూ.5కోట్లతో ఆత్మలింగేశ్వరస్వామి దేవాలయాన్ని నిర్మిస్తున్నారు...అయితే ఆయన ఎదుగుదలను కొందరు ఓర్వలేక దాడిచేయడం సిగ్గుచేటని మండల యాదవ, బీసీ సంఘ నాయకులు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంఘం అధ్యక్షులు కొప్పుల రాంబాబు, గుంట్రు ముత్తయ్య, మాదిబోయిన సత్యనారాయణ, రామకృష్ణ, సంఘ నాయకులు ముళ్లపూడి వీరయ్య, వెంకట్రావు, ముత్యాలరావు, జంగిలి లక్ష్మినారాయణ, నర్సింహారావు, బీసీ సంఘం నాయకులు పలగాని శోభనాద్రి, రాంబాబు, యాదవసంఘం యూత్ నాయకులు గుంటూరు సాయిరాం, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సకాలంలో లోన్ చెల్లించి ప్రభుత్వ రాయితీ పొందాలి

## -మణుగూరు పీఏసీఎస్

## అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 25:*

రైతులు సకాలంలో లోన్ చెల్లించి ప్రభుత్వం నుండి వచ్చే రాయితీ పొందాలని మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన శనివారం స్థానిక సొసైటీ కార్యాలయంలో జరిగిన డైరెక్టర్ల సమావేశంలో



పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలోని డైరెక్టర్లు రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. సకాలంలో చెల్లిస్తేనే ప్రభుత్వం నుండి రాయితీ వస్తుందన్నారు. సుదీర్ఘకాలంగా రుణాలు తీసుకున్న రైతులకు కూడా వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అవకాశం వచ్చిందన్నారు. ధాన్యం సేకరణ దిగ్విజయంగా ముగించామని తెలిపారు. వైస్ చైర్మన్ దొండేటి రామ్మోహన్‌రావు, డీసీసీ బ్యాంక్ మేనేజర్ బి.సీతారామయ్య, డైరెక్టర్లు మాధవి, ప్రసాద్, నాగేశ్వరావు, నర్సింహారావు, రవి, సతీష్, రాంబాబు, సలీమ్, సీఈవో జ్ఞానదాసు, తాజుద్దీన్, రాఘవులు, శివ, సతీష్ పాల్గొన్నారు.

## చిరుధాన్యాలు, రక్తహీనతపై ర్యాలీ, ప్రతిజ్ఞ



**కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:**
ఆరోగ్య సంరక్షణకు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మఅన్నారు.పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా కామేపల్లి కేజీబీవీ (పాత లింగాల) లో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మిల్లెట్స్ ఆఫ్ ద ఇయర్ చిరుధాన్యాల ఉపయోగం గురించి సూపర్‌వైజర్ వి లలితమ్మ వివరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రతిరోజు పోషకాహారం తీసుకోవాలని, తద్వారా రక్తహీనతతోపాటు ఇతర అనారోగ్య సమస్యలను దూరం చేయవచ్చన్నారు.అదే విధంగా 6 నుండి 10వ తరగతికి చెందిన బాలికలతో హ్యాండ్ వాష్, ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు.9వ తరగతి బాలికలకు చిరుధాన్యాల వాడకం, రక్తహీనత అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన బాలికలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వాతి, సైన్స్ ఉపాధ్యాయులు పార్వతి, కవిత, ఏఎన్ఎం నాగేంద్ర, ఆశా కార్యకర్త శైలజ, అంగన్వాడీ టీచర్లు అహల్య, లక్ష్మిలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బస్సు పాసులు

**కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:**
ఖమ్మం ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రజల వద్దకు ఆర్టీసీ ప్రోగ్రాంను కామేపల్లి మండలం పండితాపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో దివ్యాంగులకు బస్సు పాసులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూడు దుర్గా జ్యోతి, బస్సు పాస్ ఇష్యూ అధికారులు మెరుగు రవీంద్రనాథ్,భుజంగరావు,బిఆర్ఎస్ జిల్లా నాయకులు మూడు కృష్ణప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ పంచాయతీకి మూడు పురస్కారాలు




**సుజాతనగర్, మార్చి 25 - ప్రభాతవార్త:**
నేషనల్ పంచాయతీ అవార్డ్సులో భాగంగా జాతీయ పంచాయతీ పురస్కారాలను కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా శనివారం అందించారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన సుజాతనగర్ పంచాయతీకి మూడు పురస్కారాలు లభించాయి. సెల్ఫ్ సఫీషియెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్ పంచాయతీ విబాగంలో ప్రథమ, పంచాయతీ విత్ గుడ్ గవర్నెన్స్ విభాగంలో ప్రథమ, పావటరీన ఫ్రీ ఎన్‌హాన్స్‌డ్ లైవ్లీహుడ్ పంచాయతీ విభాగంలో ద్వితీయ పురస్కారలు లభించాయి. ఈ కార్యక్రమంలో డీపీవో రమాకాంత్, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, ఎంపీపీ భూక్యా విజయలక్ష్మి, ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఎంపీవో ఖాజా మోహినుద్దీన్ ఖాన్, సర్పంచ్ సీకా కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి బోగా నరేంద్ర ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
చిరుధాన్యాల ఉపయోగం, వాటి వలన కలిగే లాభాలను విద్యార్థినులకు వివరించారు. శనివారం ఇల్లెందు పట్టణంలోని సుదిమళ్ల రెసిడెన్సియల్ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలలో రక్తహీనత, దాని నివారించే మార్గాలను వివరించారు. బాలికలకు చిరుధాన్యాల వలన కలిగే లాభాలపై వకృత్వ పోటీలను నిర్వహించారు. దీనిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీడీపీవో లక్ష్మీప్రసన్న, సూపర్‌వైజర్లు జె.జ్యోతి, రామకళ, అంగన్‌వాడి టీచర్లు టి.అరుణ, నర్సమ్మ, సరిత, సారమ్మ, నీరజ, సరస్వతి, వెంకటనర్సమ్మ, నీల తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో కాంగ్రెస్ నిరసన

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ ప్రభుత్వంపై మండి పడ్డారు. గతంలో మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం ఇందిరా గాంధీపై అనర్హత వేటు వేసి పతనం అయిందని, ఇప్పుడు రాహూల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం అనర్హత వేటు వేసి పతనమొందడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కిశోర్, శ్రీనివాస్, మసూద్, శంకర్, లక్ష్మణరావు, వెంకటనారాయణ, వెంకటేశ్వర్లు, కంచర్ల శ్రీనివాస్, సోను, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## కొమరయ్యకు సాంబశివరావు నివాళులు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సీపీఐ, ఏఐటీయూసీ సీనియర్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి జక్కుల కొమరయ్య ఇటీవల మృతి చెందారు. శనివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొమరయ్య ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుమారుడు శ్రీనివాస్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ నీతికి, నిజాయితీ కలిగిన వారని నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడిచి కార్మిక వర్గానికి సేవలందించారని, ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఆయనతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.సారయ్య, ఏపూరి బ్రహ్మం, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, కుమ్మరి రవీందర్, శంషుద్దీన్, వడ్ల శ్రీనివాస్, బంటు యాదగిరి, బొల్లి కొమరయ్య, వళి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## జాతీయ పంచాయతీ అవార్డులను అందజేసిన కలెక్టర్




**టేకులపల్లి, ప్రభాతవార్త:**
2021-22 సంవత్సరములకు సంబంధించి జాతీయ గ్రామ పంచాయతీ అవార్డులను టేకులపల్లి మండలంలోని రెండు గ్రామ పంచాయతీలు ఉత్తమ అవార్డులను సాధించినట్లు ఎంపీడీవో దుద్దుకూరి బాలరాజు శనివారం తెలిపారు. జిల్లా అధికారుల సమక్షంలో జిల్లా స్థాయి అవార్డులు మండలంలోని బోడు, చింతోనిచెలక గ్రామ పంచాయతీలు ఉత్తమ అవార్డులు సాధించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు తీసుకున్నట్లు తెలిపారు. బోడు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇర్ప లక్ష్మినారాయణ, కార్యదర్శి రేళ్ల బాలకృష్ణ, చింతోనిచెలక గ్రామ సర్పంచ్ ఈసం నీలమయ్య, కార్యదర్శి వి.దీప్తి గ్రామ పంచాయతీలో నిష్పక్షపాతంగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి పనిచేసినందుకు ఈ అవార్డులు సాధించారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీవో గణేష్‌గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో భద్రతపై అవగాహన కార్యక్రమం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలో సివిల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రక్షణ వారోత్సవాలను శనివారం నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా రక్షణ కమిటీ కన్వీనర్, కొత్తగూడెం సేఫ్టీ ఆఫీసర్ జీవీ కోటిరెడ్డి ఆధ్వర్యంలో సేఫ్టీ కమిటీ సభ్యులు ఇల్లెందు ఏరియాలో పర్యటించి సివిల్ పనులు వారు నిర్వహిస్తున్న రక్షణ చర్యలపై తనిఖీ చేశారు. అనంతరం భద్రతపై అవగాహన కల్పించారు. రక్షణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పని ప్రదేశంలో తప్పనిసరిగా రక్షణ సూత్రాలు పాటించాలని సూచించారు. సింగరేణి ఉద్యోగులకు, కాంటాక్టు కార్మికులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇల్లెందు ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాస్, జేకే ఓసీ మేనేజర్ పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, ఈఈ సివిల్ ఆర్. వెంకటేశం, రాజారాం, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు బార్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం

**- అధ్యక్షునిగా సత్యప్రకాష్ ఎన్నిక**



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు బార్ అసోసియేషన్ 2023-24 సంవత్సరానికి శనివారం తాడూరి మహేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా మామిడి సత్యప్రకాష్, వైస్ ప్రెసిడెంట్‌గా భూక్యా రవికుమార్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా సువర్ణపాక సత్యనారాయణదొర, జాయింట్ సెక్రటరీగా కీర్తి కార్తీక్, కోశాధికారిగా కాంపెల్లి ఉమామహేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సహకరించిన సీనియర్ న్యాయవాదులకు, జూనియర్ న్యాయవాదులకు, బార్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీకి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం అందర్నీ కలుపుకుపోయి బార్ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

## పుష్కర ఘాట్‌లను సందర్శించిన జేసీ వెంకటేశ్వర్లు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని పర్ణశాల గ్రామం వద్ద గోదావరి నదీ తీరంలో ఉన్న పుష్కరఘాట్‌లను భద్రాద్రికొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. ఈ నెల 30వ తేదీన శ్రీరామనవమిని పురస్కరించుకుని పర్ణశాలకు వచ్చే యాత్రికులు పుణ్యస్నానం ఆచరించేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని, అక్కడ భక్తుల కొరకు అధికారులు చేస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఇటీవల సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కొరకు పర్ణశాల వద్ద పుష్కరఘాట్‌ల సమీపంలో వాల్ నిర్మాణం



కొరకు సీతమ్మ ప్రాజెక్టు పనుల నిమిత్తం గోదావరి నదిలో కాపర్ డ్యాంను నిర్మించారు. ఆ ప్రాంతంలో భక్తులు పుణ్యస్నానం ఆచరించడం వీలు పడని విధంగా ఉండడంతో భక్తులు ఆచరించే స్థలాన్ని అధికారులు మార్పులు చేశారు. ఆ ప్రదేశంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గోదావరి వద్ద గజ ఈతగాళ్ళను పెట్టి మెన్‌ను ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. త్వరిత గతిన ఏర్పాట్లను పూర్తి చేయాలని, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను జేసీ ఆదేశించారు. అనంతరం పర్ణశాల పరిసర ప్రాంతాలలను, పర్ణశాలలో జరగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, డీ.ఈ టి.నాగేశ్వరరావు, ఏఈ రాజ్ సుహాస్, ఆర్.ఆదినారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాదరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఆర్డీఓను కలిసిన ఖమ్మం జిల్లా నాల్గవ తరగతి అధ్యక్ష కార్యదర్శులు



*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*

నూతనంగా ఎన్నిక కాబడిన ఖమ్మం జిల్లా నాల్గవ తరగతి అధ్యక్ష, కార్యదర్శులు శనివారం కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణను కలిసి పరిచయం చేసుకున్నారు. అలాగే కల్లూరు డివిజన్ పరిధిలోని ఆరు మండలాల తహశీల్దార్ కార్యాలయాలకు వెళ్లి పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. అధికారులను కలిసిన వారిలో అధ్యక్షులు గుగులోత్ బిక్కు, సహాయ అధ్యక్షులు రాచూరి ఓదేలు, ఉపాధ్యక్షులు ఇమ్మడి రామారావు, కార్యదర్శి కారపాటి వెంకట రమణ, ఆర్గనైజింగ్ సెక్రటరి షేక్ అహ్మద్ తదితరులున్నారు.

## తల్లాడ, కుర్నవల్లి గ్రామపంచాయితీలకు నేషనల్ పంచాయతీ అవార్డులు



*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*

నేషనల్ పంచాయితీ అవార్డు క్రింద జిల్లాలోనే తల్లాడ మండలంలోని రెండు గ్రామపంచాయితీలు ఎంపిక కావడంతో జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్, అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ పంచాయితీ అవార్డు క్రింద 9 అంశాలపై సర్వే జరిపి నివేదిక పంపడంతో తల్లాడ మేజర్ పంచాయితీ స్వయం సమృద్ధి కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయితీగా మహిళా సంక్షేమంలో కుర్నవల్లి పంచాయితీ ద్వితీయ స్థానం దక్కించుకోవడంతో శనివారం కలెక్టర్ కార్యాలయంలో తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, కార్యదర్శి వై. సువర్ణ



ఉమ, కుర్నవల్లి సర్పంచ్ అయిలూరి లక్ష్మి, కార్యదర్శి వెంకటేశ్వర్లులకు సన్మానం చేశారు. తల్లాడ మేజర్ పంచాయితీలో ఇటీవలనే బాధ్యతలు స్వీకరించిన సువర్ణ ఉమ పచ్చదనం, పరిశుభ్రతతో పాటు ఇంటి పన్నుల వసూళ్ళ విషయంలో 90 శాతంకు పైగా వసూలు చేసి తల్లాడ మండల చరిత్రను తిరగరాసారు. సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి కూడా గ్రామాభివృద్ధిలో తోటి పాలకవర్గంతో పాటు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. కార్యదర్శి ఉమ మాత్రం గత మూడు, నాలుగు సంవత్సరాల నుంచి పేరుకుపోయిన బకాయిలను కూడా ముక్కు పిండి వసూలుచేయడంలో సఫలీకృతులయ్యారు. ప్రధానం తల్లాడలో స్వయం సమృద్ధి కార్యక్రమంలో భాగంగా ఆర్టిసి బస్టాండ్, గ్రంథాలయం, క్రీడా మైదానం, ఇంటి పన్నుల విషయంలో ప్రత్యేక చొరవ చూపడంతో అవార్డు రాగా, కుర్నవల్లి పంచాయితీలో మహిళా సంక్షేమం విజయవంతంగా కొనసాగుతుండటంతో జిల్లాలోనే రెండవ ఉత్తమ పంచాయితీగా అవార్డు లభించింది. అయితే తల్లాడ సర్పంచ్‌కు అవార్డు రావడంతో పంచాయితీ పరిధిలోని ఓటర్లకంటే కుటుంబ సభ్యుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కుర్నవల్లి, తల్లాడ పాలకవర్గాన్ని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి అభినందించారు.

## మూడు పంచాయతీలకు పురస్కారాలు



*దమ్మపేట, ప్రభాతవార్త:*

నేషనల్ పంచాయతీ అవార్డులు 2021'-22 సంవత్సరాన్ని పురష్కరించుకొని దమ్మపేట మండలంలోని మూడు పంచాయతీలకు ఆరు విభాగాల్లో పురస్కారాలు దక్కాయి. కాగా ఎంపికైన మూడు పంచాయతీలకు జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా ప్రశంశాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయిలో మొత్తం ఏడు అవార్డులు రాగా అందులో ఆరు పురస్కారాలు దమ్మపేట మండలం నుండి ఎంపిక కావడం పట్ల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ పసుపులేటి కృష్ణ, సర్పంచ్‌లు ఆళ్ళ ప్రభావతి, పాశం సుగుణ, దార నర్సింహారావు, ఆళ్ల జంగం, అచ్యుతరావు, ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిఐ, ఎస్ఐలను సత్కరించి ఆలయ కమిటీ



*అశ్వారావుపేట రూరల్, మార్చి 25 ప్రభాతవార్త:*

మండలంలోని ముత్యాలమ్మ తల్లి పాలకమండలి ఆద్వర్యంలో స్థానిక



సిఐ బాలకృష్ణ, ఎస్ఐ రాజేష్‌లను స్థానిక పో లీస్ స్టేషన్‌లో శనివారం ఘనంగా సత్కరించారు. ఐదు రోజుల పాటు జరిగిన చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ జాతరలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పగడ ్భంధీగా చర్యలు చేపట్టారని సిఐ, ఎస్ఐలను, పోలీస్ సిబ్బందిని పాలక మండలి ప్రసంశించింది. ఈ కార్యక్రమంలో బిర్రం వెంకటేశ్వరావు, లోకం సాంబశివరావు, ఉప్పల నాగు, నాగేంద్రరావు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై అవగాహన సదస్సు



*దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పట్వారిగూడెం రైతువేదిక ఆవరణంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మిలెట్‌లో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. కాగా జిల్లా శిశు సంక్షేమ అధికారిణి స్వర్ణలత పాల్గొని మిలెట్స్ ఆహారం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అంగన్‌వాడీల సేవలు మెరుగు పర్చాలనిపేర్కొన్నారు. 1098గురించి, హెల్ప్‌లైన్ నెంబర్‌ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జ్యోతి, ఎంపిపి సోయం ప్రసాద్, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, సర్పంచ్ మొగిలి అంజలి, దొడ్డాకుల రాజేశ్వరావు, సూపరవైజర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట వార్త



## పేట పంచాయతీకి జిల్లాస్థాయి అవార్డు



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీకి జిల్లా స్థాయి అవార్డు లభించింది. శనివారం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ స్టేట్ వికాస్ పురస్కార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతుల మీదుగా సర్పంచ్ అట్టం రమ్య, కార్యదర్శి హరికృష్ణలకు పురస్కారాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ విద్యాధర్‌రావు, ఎంపిఓ సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎంపి సభ్యత్వాన్ని రద్దుచేయడాన్ని నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. శనివారం స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి మాట్లాడుతూ రాహుల్‌గాందీపై తప్పుడు కేసులు పెట్టి జైలు శిక్ష పడేలా చేసి ఇప్పుడు పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసేందుకు మోడీ సర్కార్ ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మా రాంబాబు, మద్దిశెట్టి సత్యప్రసాద్, కొప్పుల శ్రీను, జగన్, రాజేంద్రప్రసాద్, చంద్రరావు, శ్రీను, అర్జున్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి దేవాలయానికి బోరు వితరణ



*దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో గల శ్రీ సంతాణ వేణుగోపాల స్వామి దేవాలయానికి మండల బిజెపి అధ్యక్షులు దారా నాగేశ్వరావు-శ్రీదేవి దంపతులు బోరు, మోటర్‌ను వితరణగా అందజేశారు. వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నాగేశ్వరావు దంపతుల ఆర్థిక సహకారంతో అందజేసిన బోరు, మోటర్ పనులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి ఇంచార్జి భూక్యా ప్రసాదరావు, ఉడతనేని విశ్వేశ్వరరావు, డాక్టర్ బాలాజీ, ముసుగు రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పసుమర్తి విశ్వేశ్వరరావు, దారా తాతారావు, సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బ్రహ్మోత్సవాలు-భారీగా తరలివచ్చిన భక్తులు







**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 25**

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీ కోటమైసమ్మ ఆలయంలో మూడు రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు మహాపూర్ణాహుతితో శనివారం ముగిసాయి. వేదమంత్రోచ్చారణలతో ట్రస్టు చైర్మన్ పర్సా పట్టాభిరామారావు-విజయలక్ష్మి దంపతులు, దేవాదాయ శాఖ ఇవో వేణుగోపాలాచార్యులు, పాండురంగారావు-ఉదయశ్రీ దంపతులు, అర్వపలి ్ల రాధాకృష్ణ-విజయలక్ష్మీ, తాటిపల్లి సుబ్బారావు- కల్పన, ఎలుగూరి మధు-జయశ్రీ, గద్దె సురేష్-శ్రీలత, యామసాని జనార్ధన్-లక్ష్మి, పుల్లూరి రజనీకాంత్-ఉమ దంపతుల చేతుల మీదుగా ఆలయ పూజారి కొత్తలంక కైలాస్ శర్మ పర్యవేక్షణలో యలమంచిలి రాదాకృష్ణ బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాపూరా ్ణహుతి ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ప్రత్యేక పూజల్లో ఆలయ ప్రాంగణంలోగల దేవతామూర్తులన్నింటికి పవిత్రారోహణం, కలశ ఉద్వాసనము, నిర్వహించిన అనంతరం మహదాశ్వీరచనం, పండిత సత్కారంతో ఈ ఉత్సవాలు ముగిసాయి. చివరిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ ్మవారిని దర్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమాల్లో పూజారి కైలాస్‌శర్మ, పర్సా సాయికుమార్, మూడు మోహన్ తదితరులు పాల్గొన్నారు

**అన్నదానం**

అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం ఇల్లందు మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత 3 రోజులుగా ఇల్లందు మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర ్యంలో పలువురి సహకారంతో ఆలయం వద్ద అన్నదానం కార ్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జుగల్ కిషోర్ ఖండెల్‌వాల్, తాటిపల్లి సుబ్బారావు, కండె రమేష్, రితేష్ గోయల్, వినోద్ లాహోటి, ఆర్ జగన్నాధం, నూక ఆనందరావు, ముఖేష్ సాహు, ఎలుగూరి మధు, శ్యామ్ గోయల్, అనిల్ బూతడా, పాల్గొన్నారు

# బిఆర్ఎస్ కార్యకర్తల్లో జోష్ నింపిన ఆత్మీయ సమ్మేళనం

**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 25**

మండల బిఆర్ఎస్ ఆద్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార ్యక్రమం పేరుపల్లిలో నిర్వహించగా విజయవంతం కావటంతో మండల బిఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నెలకొంది. మండల పార్టీ ఇటీవల కాలంలో అధ్యక్షుల మార్పుతో కొంత గందరగోళంగా మారినా ఆ పార్టీలో ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావడంతో నాయకుల్లో నూతన ఉత్సాహం కనిపించింది. ఇటీవలే మండల పార్టీ పగ్గాలుచేపట్టిన పెదబోయిన ఉమాశంకర్, ప్రధానకార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్ పర్యవేక్షణలో గ్రామ కమిటీలలో ఉత్సాహం నింపుతూ కమిటిల బాధ్యతలను తెలియజేస్తూ బిఆర్ఎస్ కార్యక్రమాలను ఒకతాటిపైకి తీసుకవచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. సింగరేణి మండలంలో ఒకవైపు తాజా వర్గీయులు, మరోవైపు మాజీ ఎంఎల్ఏ వర్గీయులు,



ఇంకోవైపు పొంగులేటి అనుచరులు..ఈ మూడు వర్గాలతో పార్టీలో మండలంలో కొంత గందరగోళ పరిస్ ్తతులు నెలకొన్నాయి. ఈ క్రమంలో నూతన పాలకవర్గం గ్రామీణ స్థాయిలో కమిటిలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించటంతో పాటు పార్టీకి సంబందించిన కార్యకలాపాలను వికే ంద్రీకరణ చేయడంతో సత్ఫలితాలను ఇస్తున్నాయి. దీనికి అనుగుణంగా పేరుపల్లిలో చేపట్టిన ఆత్మీయ సమ్మేళనంలో పది పంచాయతీల కమిటిలు ఆ ప్రాంత నేతలు సమన్వయంతో పనిచేయడంతో సభ విజయవంతం అయింది. దీనికి తోడు జిల్లా పారీ ్ట అధ్యక్షులు తాతా మధు చెప్పిన కొన్ని మాటలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ సమ్మేళనం కేవలం పార్టీ అంతర్గత ఆత్మీయ సమ్మేళనమని ఆయా పంచాయతీల్లో చేసిన పనులు పూర్తి కావాల్సిన సమస్యలపై దృష్టిసారించి పార్టీ పరంగా ఏం చేయాలనేది తెలపాలని సూచించారు. ఇకపోతే మరోమూడు ఆత్మీయ సమ్మేళనాలు విజయవంతం చేసే క్రమంలో ఆయా ప్రాంతాలకు చెందిన నాయకులు పూర్తి బాద్యతలు తీసుకోవాలని లేనిచో వారిపై పార్టీ పరంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని జిల్లా పార్టీ అధ్యక్షులు సూచన ప్రాయంగా తెలియజేయడం నాయకుల్లో కొంత ఆలోచనను కలగజేసింది, మండల పార్టీ అధ్యక్షులు ఉమాశంకర్ మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను పూర్తి స్తాయిలో విజయవంతం చేసేందుకు నాయకులు,గ్రామ కమిటిలు, ప్రజాప్రతినిధులు, సహకరిస్తున్న తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేసారు.

# మోడీ బెదిరింపులకు కాంగ్రెస్ బెదిరేది లేదు

**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 25**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు విధించటం ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని కాంగ్రెస్ నేతలు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, దారావత్ భద్రునాయక్‌లు అన్నారు, కారేపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద శనివారం కేంద్రంలో మోడీ ప్రబుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ దిష్టిబొమ్మను దహనం చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం భారత ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు దేశప్రజల ఆస్తిని ఇష్టం వచ్చిన రీతిలో ప్రధాని మోడీ స్నేహితులైన ఆదాని, నీరబ్‌మోడీ, మోహల్ చుక్సీలకు దోచిపెడుతూ ప్రభుత్వ రంగ సంస్తలను నిర్వీర్యం చేసు ్తన్నారని ఆరోపించారు. దేశంలో ప్రజల మధ్య లౌకిక వాద స్పూర్తిని నింపేందుకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్‌చేపట్టిన భారీ పాదయాత్రకు భయపడిన మోడీ ఉన్న వాస్తవాలను చెప్పినందుకు ఇబ్బందులు కలుగజేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని నిర్బందాలు పెట్టినా భయపడటానికి రాహుల్ గాంధీ సావర్కర్ కాదని దేశ స్వాతంత్ర్యం కోసం సర్వం త్యాగం చేసిన నాయకుల



అడుగుజాడల్లోనే పయనిస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్య లౌకిక వాదులు ఈ చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల అధ్యక్షులు గోపాల్ నాయక్, పోలగాని శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, భూక్యా తారాచంద్, ఈసాల చాయాదేవి, హంకీ, భూక్యా బాలు, పులసం భద్రం, రవి, శివాజీ, లాకావత్ రాజేష్, డి కార్తీక్, వెంకటేష్, హథీరాం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రాహుల్‌కు తాము అంతా అండగా ఉంటాం

**మోడీ హయాంలో అప్రకటిత ఎమర్జెనీ**

**కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై మోడీ సర్కార్ అనర్హత వేటు వేయడం దుర్మార్గమని కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి శనివారం అన్నారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ బయటపెట్టిన అదానీ కంపెనీ కుంభకోణంపై చర్చ జరగకుండా బీజేపీ అన్ని రకాల ప్రయత్నం చేస్తోందని అందులో భాగంగానే రాహుల్‌పై అనర్హత అని మండిపడ్డారు. అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందన్నారు.ప్రధాని మోదీ నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.

కోర్ట్ కూడా 30 రోజులు అప్పీల్‌కు టైం ఇచ్చిందని అలాంటప్పుడు అనర్హత వేటు ఎందుకు...? అని ప్రశ్నించారు. మోదీ కాల గర్బంలో కలిసిపోతారని శాపనార్ధాలు పెట్టారు.రాహుల్‌కు తాము అంతా అండగా ఉంటామని తెలిపారు.

కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేసిన పాదయాత్రలో ప్రభుత్వ వైఫల్యాలను రాహుల్ ఎండగట్టారని , దానిని మోడీ జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. మోదీ కలియుగ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనిని ప్రజలు గమనిస్తున్నారని గింజల నర్సింహారెడ్డి పేర్కొన్నారు.




# చిరుదాన్యాలలోనే పౌష్టికాహారం

**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 25**

తల్లులు, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే ఆహారపు అలవాట్లలో సమూలంగా మార్పు రావాలని చిరుధాన్యాలలోనే పౌష్టికాహారం ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి అన్నారు కారేపల్లిలో సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమాదేవి మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్దులకు చిరుధాన్యాల వినియోగం వల్ల లాభాలు, ఆరోగ్యంపై ప్రభావం తెలపాలన్నారు. హాండ్ వాష్ ్చేసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు పోషణ్ పక్వాడా ప్రతిజ్ఞను విద్యార్ధులచే చేయించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కందాల లిల్లి, వైస్ ప్రిన్సిపాల్ కె మేరీ, అంగన్వాడీ టీచర్లు విజయకుమారి, దేవి, రోజామణి, హైమా,సుజాత, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# చిరు ధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం



**వైరా, మార్చి25,ప్రభాతవార్త:**

చిరుధాన్యాలు తీసుకోవడం వలన మెరుగైన ఆరోగ్యం ఉంటుందని, పూర్వం ప్రజలు చిరుధాన్యాల ఆహారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవితం గడిపారని మండల ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోర బాలికలకు చిరు ధాన్యాలపై అవగాహన నిర్వహించారు. నేటి బాలలే రేపటి పౌరులు అని, ఈనాటి యుక్త వయస్సు బాలికలు రేపటి తల్లులు కావున అందరూ తమ ఆహారంలో చిరు ధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలని, వాటి వలన మంచి ఆరోగ్యం ఉంటుందని తెలిపారు. చిరుధాన్యాలతో తయారు చేసిన వంటల ప్రదర్శన చేసి వాటి గురించి బాలికలకు వివరించారు. అనంతరం బాలికలకు చిరు ధాన్యాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరి చిన విద్యార్ధులకు బహుమతులు అందజేసి బాలికల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఏఎన్ఎం జ్యోతి బాలికలకు రక్త పరీక్షలు చేసి రక్తం తక్కు వగా ఉన్నవారికి పోషకాలు ఆహారం తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపివో ధనమ్మ, ీ సూపర్‌వైజర్ పి.మాలతి, హెచ్‌ఎం, అంగన్‌వాడీ టీచర్లు,పొడపాటి అనిత, జ్యోతి,అన్నపూర్ణ, రాధ, సుజాత, పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో భోజన ప్లేట్లు పంపిణీ

**వైరా, మార్చి25,ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శాంతినగర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ నందు 22 మంది పిల్లలకు భోజన ప్లేట్లను



చింతోజు రాకేష్, మౌనిక దంపతులు అందించారు. జిల్లా వైస్ డిస్ట్రిక్ గవర్నర్2(ఎలెక్ట్) నంబూరి మధుసూదనరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలకు జిల్లా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు, టైలు, బూట్లు పాఠశాలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు సమకూర్చామని తెలిపారు. పాఠశాలలకు టివిలు కూడా అందించామని, చిన్నారులు ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా వంట సామాగ్రిని, కుర్చీలు, పిల్లలకు కావాల్సిన సదుపాయాలు క్లబ్ ఆధ్వర్యంలో అందించామని మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సీత దంపతులు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, కన్యధారి హనుమాయమ్మ, స్కూల్ హెడ్‌మాస్టర్, శ్రీదేవి, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి కుదేలైయిన అన్నదాత

**-సత్తుపల్లి డివిజన్‌లో 1000 ఎకరాలలో పంట నష్టం -ప్రాథమిక నివేధిక అందించిన వ్యవసాయశాఖ అధికారులు**



సత్తుపల్లి,మార్చి 25,ప్రభాతవార్త: అకాల వర్షం, తీవ్ర గాలిదుమ్ము ప్రభావంగా సత్తుపల్లి డివిజన్ వ్యాప్తంగా

మొక్కజొన్న, మామిడి పంటలు సాగు చేసే రైతులకు అపార నష్టం వాటిల్లింది.

ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి కొద్ది రోజులలో పంట చేతికి వస్తుందని ఆశతో చూస్తున్న మొక్కజొన్న రైతులకు అకాల వర్షం, గాలి దుమ్ముల ప్రభావంగా భారీ నష్టం వాటిల్లిందని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది మామిడి తోటల కాపు సరిగా కాయలేదని ఓ వైపు ఆందోళన చెందుతుండటంతో ఈ అకాల వర్షం గాలి దుమ్ము వల్ల మామిడి తోటలపై రైతులు పెట్టుకున్న ఆశలు అడిఆశలై య్యాయని రైతులు బోరుమంటున్నారు. గత నాలుగు రోజుల క్రితం నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షం గాలిదుమ్ము ప్రభావంగా డివిజన్ వ్యాప్తంగా మొక్కజొన్న 547 ఎకరాలు, మామిడి తోటలు 752 ఎకరాలు, కూరగాయలు తోటలు 14 ఎకరాలో సాగుచేసిన 204 మంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా ప్రకారం తేలినట్లు సత్తుపల్లి ఏడిఏ యు. నర్సింహారావు శనివారం ప్రభాతవార్తకు తెలిపారు. సత్తుపల్లి డివిజన్ వ్యాప్తంగా ఈ దిగువ తెలిపిన విధంగా మండలాల్లో వ్యవసాయశాఖ అధికారులు మరియు వారి సిబ్బంది ప్రాథమికంగా పంటలు పరిశీలించి నష్టం వివరాలను తెలిపారని ఏడిఏ తెలిపారు. సత్తుపల్లి మండలంలో 45 ఎకరాలలో మొక్కజొన్న,20 ఎకరాలలో మామిడి, కూరగాయలు 4 ఎకరాలలో 16 మంది రైతులు సాగు చేయగా వారికి ఈ నష్టం వాటిల్లినట్లు తేలింది. వేంసూరు మండలంలో 282 ఎకరాలలో మొక్కజొన్న, 652 ఎకరాలలో మామిడి, 10 ఎకరాలలో కూరగాయాలను 83 మంది రైతులు సాగుచేస్తుండగా నష్టం వాటిల్లింది. కల్లూరు మండలంలో 6 ఎకరాలలో మొక్కజొన్న,30 ఎకరాలలో మామిడి తోటలను 98 మంది రైతులు సాగు చేయగా నష్టం వాటిల్లింది. పెనుబల్లి మండలంలో 10 ఎకరాలలో మొక్కజొన్నను నలుగురు రైతులు సాగు చేయగా నష్టం వాటిల్లింది. తల్లాడ మండలంలో 204 ఎకరాలలో మొక్కజొన్న, 50 ఎకరలలో మామిడి 98 రైతులు చేయగా తీవ్ర నష్టం వాటిల్లినట్లు ఆయా మండలాలకు చెందిన వ్యవసాయశాఖ అధికారులు శ్రీనివాసరావు, రామ్మోహనరావు, ప్రసాద్‌రాజు, ఏఈఓలు తదితరులు పరిశీలించి ప్రాథమికంగా నష్టపోయిన అంచనాలను తయారు చేశారని ఇట్టి నివేధికలను ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని ఏడిఏ నర్సింహారావు తెలిపారు.

# ప్రభుత్వానికి ఆదాయాన్నిస్తున్న 'కనిగిరి గుట్టల వెదురు'

**వెదురు వేలం ద్వారా రూ. 50 లక్షలు ఆదాయం :ఎఫ్‌డిఓ మంజుల**



సత్తుపల్లి,మార్చి 25,ప్రభాతవార్త: వెదురుకు వెయ్యి లాభాలు అనే పూర్వీకుల సామెతను నేడు నిజం చేస్తున్నాయి కనిగిరి గుట్టలలో ప్రకృతి సహజంగా పెరిగిన వెదురు వృక్షాలు.సత్తుపల్లి ఫారెస్టు డివిజన్ పరిధిలోని కల్లూరు, తల్లాడ, ఏన్కూరు, చంద్రుగుండ, ప్రాంతాలలో విస్తరించిన కనిగిరి గుట్టల మీద ప్రకృతి సహజ సిద్దంగా పెరిగిన వెదురు వృక్షాలు (బొంగులు) ద్వారా ప్రభుత్వానికి ఏటా లక్షలాది రూపాయలు వేలం పాటల ద్వారా ఆధాయం సమకూరుతుంది. డివిజన్ పరిధిలోని పైమండలాల్లో 14,409 హెక్టారులలో వ్యాపించి ఉన్న కనిగిరి గుట్టలలో సహజ సిద్దంగా పెరుగుతున్న వెదురు బొంగులను అటవీశాఖ అధికారులు భద్రంగా ఇట్టి వెదురును సేకరించి డివిజన్ పరిధిలోని ఏన్కూరు డిపోకు తరలించి వేలంపాటద్వారా ప్రభుత్వానికి ఆధాయాన్ని సమకూర్చుతున్నారు. ప్రభుత్వం 2022-23 సంవత్సరానికి గాను ఇచ్చిన టార్గెట్ 6 లక్షలకు గాను ఇప్పటి వరకు 4 లక్షల వరకు వెదురును కటింగ్ చేసి డిపోకు తరలించడం జరిగిందని, మిగిలిన 2 లక్షల టార్గెట్ వచ్చే నెలలోగా పూర్తి చేయడం జరుగుతుందని సత్తుపల్లి ఎఫ్‌డిఓ వి. మంజుల తెలిపారు. శనివారం ప్రభాత వార్తతో మాట్లాడుతూ పై ఏరియాలలోని కనిగిరి గుట్టలలో పెరిగిన వెదురును ఇప్పటి వరకు 4 లక్షల వెదురును నరికి ఏన్కూరు డిపోకు తరలించడం జరిగిందని, ఈ డిపోలో ఉన్న వెదురును ప్రతి నెలలో రెండు స్లార్లు 6, 24 వ తేదీలలో వేలంపాటలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. వేలంపాటల ద్వారా ఇప్పటి వరకు 3 లక్షల వెదురు బొంగులు అమ్మకాలు జరపగా, వీటి ద్వారా 50 లక్షలు ప్రభుత్వానికి ఆధాయం సమకూరిందని ఆమె తెలిపారు. నెలలో పై రెండు తేదీలలో డిపోలో నిర్వహించే వేలంలో నల్గొండ, కరీమ్‌నగర్, ఖమ్మం, ఆంధ్రా రాష్ట్రం వ్యాపారస్థులు, ఇతరులు కూడా వస్తారని ఆమె తెలిపారు. వేలం దక్కించుకున్న వారు ముందుగా పావు వంతు రుసుము చెల్లించి మిగతాది సరుకు తీసుకెళ్లేప్పుడు మొత్తం చెల్లించి తీసుకెళ్తారని తెలిపారు. ఈ ఏడాది ఇచ్చిన వెదురు బొంగులు 6 లక్షల టార్గెట్‌కు గాను ప్రభుత్వానికి ఇప్పటికే రూ. 50 లక్షలు ఆధాయం వ చ్చిందని, మరో రూ. 50 లక్షలు ప్రభుత్వానికి ఆధాయం సమకూరుతుందని ఎఫ్‌డిఓ మంజుల తెలిపారు. కనిగిరి గుట్టలలో సహజ సిద్దంగా పెరిగిన వెదురు యాలం ద్వారా ఈ ఏడాది ప్రభుత్వానికి రూ. 1 కోటి ఆధాయం సమకూర్చి పెట్టడంలో అటవీశాఖ అదికారుల కృషి అమోఘం.

# జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైన 'కొత్తూరు'

**మంత్రి పువ్వాడచే అవార్డు అందుకున్న సర్పంచ్**




సత్తుపల్లి,మార్చి 25,ప్రభాతవార్త: నేషనల్ పంచాయతీ అవార్డులలో క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామ పంచాయతీ ఖమ్మం జిల్లా స్థాయిలోనే క్లీన్ అండ్ గ్రీన్ విలేజి ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. ఈ సందర్భంగా శనివారం ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ సర్పంచ్‌గా ఎంపికైన ఒగ్గు విజయలక్ష్మి మరియు సెక్రటరీ భార్గవ్‌ను మంత్రి రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కలెక్టర్ వీపి గౌతమ్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో వీరిని సన్మానించి జాతీయ పంచాయతీ అవార్డులు జిల్లా స్థాయి అవార్డులు అందజేయడం జరిగింది. 2021-22 జాతీయ పంచాయతీ అవార్డులకు సంబంధించి 9 థీమ్‌లలో జిల్లా స్థాయిలో ఒకొక్క థీమ్‌లో మొదటి 3 స్థానాలలో నిలిచిన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు, కార్యదర్శులకు థీన్ దయా ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డులను అందజేయడం జరిగింది. సత్తుపల్లి మండలంలో కిష్టారం పంచాయతీ సర్పంచ్ రేణుకా ఈశ్వర్, కాకర్లపల్లి పంచాయతీ కంచర్ల రమాదేవిలకు కూడా ఉత్తమ పంచాయతీలుగా ఎంపిక కాబడి ఈ సందర్భంగా వారు అవార్డులు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాత మధు, జె డ్పి చైర్మన్ కమల్ రాజు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరారవు, అధనపు జిల్లా కలెక్టర్ పంచాయతీ విభాగం మొగిలి స్నేహలత, జేసి మధుసుధన్‌లు పాల్గొన్న వారిలో ఉన్నారు.




# ఇమామ్‌బి మృతిపట్ల మట్టా సంతాపం



కల్లూరు, మార్చి 25, ప్రభాతవార్త: కల్లూరు మేజర్ పంచాయితీ, పుల్లయ్య బంజర్ రోడ్‌లో నివాసముంటున్న మెహబ్ హుస్సేన్, యాసిన్‌ల మాతృమూర్తి ఇమామ్‌బి మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శనివారం ఇమామ్‌బి పార్థీవదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్మనేని ప్రసాద్‌రావు, యనుముల రాము యాదవ్, షేక్ కరీముల్లా, రహమత్‌పాషా, రేపాకుల రామకృష్ణ, అషు, రామకృష్ణ, షకీల్, జుబేర్, సమీర్, ఉపేంద్ర, సల్మాన్, ప్రసాద్, మోరియా, అన్వర్, సోను, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నిర్మాణ పనులు చేపట్టాలి



కల్లూరు, మార్చి 25, ప్రభాతవార్త: కల్లూరు మండల పరిధిలో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నిర్మాణ పనులు చేపట్టాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కృష్ణకుమారి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకువెళ్ళడంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అధికారులను ఎస్టిమేట్‌లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పరిధిలో కల్లూరు, పెనుబల్లి, తల్లాడ మండలాలకు చెందిన ఐసిడిఎస్ టీచర్లు, వర్కర్లు సుమారు 250 మంది వరకు ఉంటారని ఆమె తెలిపారు. వారు సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు, కార్యాలయపు సిబ్బందికి సంబంధించిన భవనాలు ఏర్పాటు చేయాలని ఆమె ఎమ్మెల్యేకి తెలిపారు.

# ముచ్చవరంలో పోషణ పక్షం కార్యక్రమం



కల్లూరు, మార్చి 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని ముచ్చవరం గ్రామపంచాయితీలో శనివారం పోషణ పక్షం నిర్వహించారు.సిడిపిఓ కృష్ణకుమారి మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారం గురించి, సేవల గురించి వివరించారు.గర్భిణీలకు, పిల్లలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఆశా కార్యకర్తలతో రక్త పరీక్షలు చేశారు. మిల్లెట్స్‌పై అవగా హన కల్పించారు. సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, పౌష్టికాహారం గురించి అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో విసిపిసి కమిటిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి పద్మావతి, సూపర్‌వైజర్ సుజాత, చాంద్‌పాషా, సెక్రటరి, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి: కందాళ




*నేలకొండపల్లి, మార్చి 25 (ప్రభాతవార్త):* రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం నేలకొండపలి ్లలోని మండల పరిషత్ కార్యాలయం నందు ప్రభుత్వ జీవో నెంబర్ 58, 59 క్రింద మంజూరైన ఇళ్ళ పట్టాలను సంభందిత లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేసారు. అలాగే, స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద 56 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.1,860,500లు చెక్కులను ఆయన అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల మండల తహసీల్దార్ దార ప్రసాదు, ఎంపి డివో కె.జమలారెడ్డి, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపలి ్ల, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, ఎంపిటిసి మెంబర్‌లు శీలం వెంకటలక్ష్మీ, మేళ్ళచెరువు అరు ణ, మంగాపురంతండా గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్, నాచేపల్లి గ్రామ సర్పంచ్ మండది రాజేష్, అజయ్‌తండా గ్రామ సర్పంచ్ బాణోతు పార్వతి, కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్థానిక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, కుందా శ్రీనివాసరావు, నమ్మద్, బాణోతు శంకర్, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహా రావు, ఆదాం

# పాలేరు బరిలో నేనే : ఎమ్మెల్యే కందాళ




*కూసుమంచి / ఖమ్మం రూరల్, మార్చి 25 (ప్రభాతవార్త):* రానున్న ఎన్నికల్లో తిరిగి తానే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ప్రస్తుత పాలేరు సిట్టింగ్ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం కూసుమంచిలో జరిగిన పాలేరు నియోజకవర్గస్థాయి పార్టీల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలేరులో ఖచ్చితంగా తాను నిలబడతానని, అంతే ఖచ్చితంగా గెలుస్తానని, వార్ వన్‌సైడ్ ఉంటుందని, తప్పకుండా తనదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలతో అధికార పార్టీ బీఆర్ఎస్ పొత్తు ఉంటుందన్న ప్రచార నేపథ్యంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాలేరు నియోజకవర్గంలో ప్రజా చైతన్య యాత్ర తలపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. కమ్యూనిస్టులకు ఓట్లేసే రోజులు పోయాయని సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. తాను అట్టడుగున ఉన్న ప్రజలకు సహాయం చేస్తున్నానని పేర్కొన్నారు. ఎవరిని ఇబ్బంది పెట్టే ఉద్దేశం తనకు లేదని, చైతన్యయాత్ర తలపెడుతూ సీటు తమకే అంటున్నారని ఎద్దేవా చేశారు. నేను మంచి చేస్తానని నమ్మితే తిరిగి తనకు ఓట్లు వేయమని ఆయన ఈ సందర్భంగా అనడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# కౌలు విపరీతంగా వసూలు చేస్తే శిక్ష తప్పదు

*-సీపీఐ (మావోయిస్టు) అరుణ*

చర్ల : మండలం గోదావరి తీరాన ఎక్కువగా లంక భూములు గల వీరాపురం జీ.పి.పల్లి, ఎం.పీ.పల్లి, చింతకుంట, సి.కత్తిగూడెం, మొగల్లపల్లి, గొంపల్లి, లింగాపురం, కొత్తపల్లి, తేగడ, కుదునూరు, సత్యనారాయణపురం గ్రామాలలో గల షెడ్యూల్డ్ ప్రాంతంలో కొందరు పెత్తందార్లు తమ భూములు కౌళ్ల విపరీతంగా పెంచి సామాన్య రైతులను వ్యవసాయానికి దూరం చేస్తున్నారని సీపీఐ(మావోయిస్టు) చర్ల - శబరి ఏరియా కార్యదర్శి అరుణ పేరిట లేఖ విడుదల చేశారు.

ఏజెన్సీ చట్టానికి విరుద్ధం, కౌలు చట్టానికి వ్యతిరేకంగా భూ స్వామ్య పెత్తందారులు ఎకరానికి రూ.80వేల నుండి రూ.1.20లక్షలు వసూలు చేస్తూ సామాన్య రైతుల రక్తంతో కోట్లు గడిస్తున్నారని,తద్వారా గిరిజన, గిరిజనేతర చిన్న సన్న కారు రైతులు వ్యవసాయం చేయలేని పరిస్థితి దాపురించిందని, ఒ పక్క సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కరకట్ట నిర్మాణం వలన రోడ్డున పడుతున్న కోరగడ్డ భూములు కోల్పోతున్న రైతుల జీవితాలు చిన్నాభిన్నం అవుతుంటే, భూ స్వామ్య పెత్తందారీ వ్యవస్థ వల్ల సామాన్య గిరిజన, గిరిజనేతరులు అధిక కౌలు మూలంగా వ్యవసాయం పూర్తిగా వదిలేసి కూలీలుగా మారుతున్నారని, అప్పట్లో సీలింగ్ చట్టాన్ని సైతం పాతరేసి వందల ఎకరాలు వాళ్ళ కబంద హస్తాలలో ఉంచుకొని ఇప్పటికీ భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థను




కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.

కౌలు ధరలు పెంచడంలో భూస్వామ్య పెత్తం దారులతో కొంతమంది వలస అగ్రవర్ణ గిరిజనేతరులు కుమ్మక్కై వారికి వారే పోటీలు పడుతూ వారే కౌలు ధరలను విపరీతంగా పెంచుతున్నారని, పెత్తందార్ల చెంచాగాళ్లకు, వారికి గులాం గురుచేసేవారికి 30 నుంచి 60 ఎకరాలు భూములు ఇప్పిస్తున్నారు. దీని మూలంగా రాను రానూ సన్న కారు రైతుల జీవితాలు రోడ్డున పడుతున్నాయి. నిత్యం వ్యవసాయం చేసుకొని జీవించే చిన్న సన్న కారు రైతులను భూమికి దూరం చేస్తే సహించమని, గిరిజన, గిరిజనేతర సామాన్య రైతులకు వ్యవసాయం చేసుకునే విధంగా ఎకరానికి రూ.30వేల నుండి రూ.50వేల లోపు కౌలు ధరలకు భూములను కౌలుకి ఇవ్వాలని, భూస్వామ్య బ్రోకర్లుగా ఉన్న వలస గిరిజనేతరులు మనిషికి 15 ఎకరాల లోపు కౌలు భూమి సాగు చేసుకోవాలని, భూస్వామ్య పెత్తందారులు ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిస్తున్నాం.

ఈ కౌలు ధరల పెరుగుదలకు కారకులైన భూస్వామ్య వాదులారా మీ పద్ధతి మార్చుకొని సామాన్య, మధ్య తరగతి రైతులకు అందుబాటులో కౌలు ధర నిర్ణయం జరగాలని ఆ లేఖ ద్వారా డిమాండ్ చేశారు. కౌలు ధరల తగ్గింపునకై రైతులందరూ సమిష్టిగా పోరాటాలు సాగించాలి అని పిలుపునిచ్చారు.

భూస్వామ్య పెత్తందారులు, భూస్వామ్య వాదులు పాత పద్ధతినే కొనసాగిస్తే భూస్వాముల భూముల్లో ఎర్రజెండాలు పాతక తప్పదని హెచ్చరిస్తున్నామని, ఈ ప్రాంతంలో ఉన్న చోటా, మోటా రింగులీడర్లు, భూస్వాములు గ్రామాల్లో పెత్తందారి వ్యవస్థను కొనసాగిస్తే మావోయిస్టు పార్టీ నుండి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజా కోర్టులో శిక్ష తప్పదని హెచ్చరిక జారీ చేస్తున్నామని ఆ లేఖలో పేర్కొన్నారు.




## పేదలకు దుస్తులు పంపిణీ



*నేలకొండపల్లి, మార్చి 25 (ప్రభాతవార్త):* వాసవి క్లబ్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా డిస్ట్రిక్ ఇంచార్జ్ ఫర్ విజయం ఆఫీసర్, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి తన తండ్రిగారైనా స్వర్గీయ కనమర్లపూడి వెంకటేశ్వర్లు ఎనిమిదవ వర్ధంతిని పురస్కరించుకుని వాసవి క్లబ్, వనిత భక్తరామదాసు క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నేలకొండపల్లి నందు రేగూరి వాసవి, రేగూరి హనుమంతరావు దంపతులు పేదలకు దుస్తులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వనిత భక్తరామదాసు క్లబ్ అధ్యక్షులు దోసపాటి ఉషారాణి, జోన్‌చైర్మన్ కొత్త కరుణ, రీజియన్ చైర్మన్ దోసపాటి చంద్రశేఖర్, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నా



*తల్లాడ, మార్చి 25, (ప్రభాతవార్త)* గ్రామాల అభివృద్ధి కోసం తన శక్తి మేరకు కృషిచేస్తున్నానని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం తల్లాడలో నేషనల్ పంచాయితీ అవార్డు క్రింద 17 గ్రామపంచాయితీల సర్పంచ్‌లను, కార్యదర్శులను సన్మానించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధుల ద్వారా పంచాయితీలు ఎంతో ప్రగతి సాధించాయని గుర్తు చేశారు. తాను నిత్యం నియోజకవర్గంలోనే మమేకమై సమస్యల పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుందని కొన్ని సందర్భాల్లో ఇబ్బందులు కూడా ఎదురవుతున్నాయని గుర్తు చేశారు. మిగిలిపోయిన పనులకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం కోసం కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఎంపిడిఓ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు మాల దారులకు అన్నదానం



*తల్లాడ, మార్చి 25, (ప్రభాతవార్త)* మండలంలోని కుర్నవల్లి గ్రామంలో శనివారం సుమారు నాలుగు వందల మందికి అన్నదానం చేశారు. ఎంపిటిసి అన్నెం కళావతి ఆధ్వర్యంలో యేసుక్రీస్తు మాలధారణ చేసిన వారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అన్నెం కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుకు గురైన వారిని సీపీఆర్ ద్వారా రక్షించవచ్చు

**- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**
**- ప్రతి ఒక్కరూ సీపీఆర్ పై అవగాహన కలిగి ఉండాలి**
**- సీపీఆర్ దశలపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి**



**ఖమ్మం, మార్చి 25 ప్రభాతవార్త:** ఆకస్మికంగా గుండెపోటుకు గురై చనిపోతున్న వారిని సీపీఆర్ నిర్వహించడం ద్వారా రక్షించవచ్చని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఐడీఓసీలోని సమావేశ మందిరంలోఏర్పాటు చేసిన సీపీఆర్ అవగాహన కార్యక్రమంలో మంత్రి పాల్గొని స్వయంగా సీపీఆర్ ప్రక్రియ ఎలా చేపట్టాలో చూపి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా సీపీఆర్ దశలపై కమీషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖచే రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జీవనశైలి, ఆహారపు అలవాట్లు మారడంతో ప్రపంచవ్యాప్తంగా సడన్ కార్డియాక్ అరెస్ట్‌లు, ఆకస్మిక గుండెపోటులు పెరిగాయని, గుండెపోటుకు గురైన వారికి వెంటనే కారియో పల్మనరీ రీససిటేషన్ చేయగలిగితే ప్రాణాపాయం తప్పే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కరోనా తరువాత చిన్న వయస్సు వారికి కూడా గుండెపోటు వస్తుందని, గుండెపోటు వచ్చిన వారికి వైద్యుని కొరకు వేచి చూడాకుండా వెంటనే



సీపీఆర్ నిర్వహించడం ద్వారా మరణాలు తగ్గించ వచ్చని అన్నారు. ప్రాణానికి మించింది ఏదీ లేదని, మన చుట్టు ప్రక్కల వారు ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోతే వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడవచ్చని తెలిపారు. ఈ దిశగా శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వారు తిరిగి ఇతరులకు శిక్షణ ఇస్తారని అన్నారు. అదేవిధంగా ఆకస్మికంగా కుప్పకూలిన వ్యక్తిని పలకరించి నాడి, ఊపిరి తీసుకుంటున్నారో లేదో పరిశీలించాలని, సీపీఆర్ నిర్వహించే ముందు ఆ వ్యక్తి నిజంగా గుండెపోటుకు గురయ్యారా లేదా అని గుర్తించాలని సూచించారు. ఇటీవల హైదరాబాద్‌లో ట్రాఫిక్ కానిస్టేబుల్ సీపీఆర్ నిర్వహించడం ద్వారా ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడారని, ఆ స్ఫూర్తితో ఫ్రంట్ లైనర్స్‌కు శిక్షణ ఇవ్వడం ద్వారా కొందరి ప్రాణాలైనా కాపాడవచ్చనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, జెడ్పీ సీఈవో అప్పారావు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. మాలతి, జిల్లా అధికారులు, వైద్యాధికారులు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# బిజేపిని ఎదుర్కునేందుకు కమ్యునిస్టులతో కలిసి పని చేద్దాం

**-బిఆర్ఎస్ పార్లమెంటరీ నేత, ఎంపి నామా వెల్లడి**
**-జిల్లాలో ఎవ్వరికి ఏసీటు వచ్చినా కల్సి పని చేద్దాం**
**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వెల్లడి**
**-జనచైతన్య యాత్రకు సిపిఎం శ్రేణులు ఘనస్వాగతం**
**-సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ ఎంపి నామా, జెడ్పీ వైస్‌చైర్మన్, ఎంపిపి**





**నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్తః** తెలంగాణలో బిజేపిని అడుగు పెట్టనీయకుండా చేయాలని, అందుకు కమ్యునిస్టులతో కల్సి పనిచేసే అవకాశం వచ్చిందని, మరొకసారి అందరం కల్సి పని చేయాలని బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు వెల్లడించారు. సిపిఎం జనచైతన్య యాత్ర రథసారధి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బస్సు యాత్ర బృందం శనివారం నేలకొండపల్లికి రాగా సిపిఎం శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక పిఎస్సార్ సెంటర్ నందు జరిగిన జనచైతన్య యాత్ర బహిరంగసభలో ఎంపి నామా నాగేశ్వరరావు, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్లచట్టాలను తెస్తే బిల్లులను ఉపసంహారించుకునే వరకు అన్ని రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు పోరాటం చేసాయని చెప్పారు. ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వంను రద్దు చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా సిఎం కేసిఆర్ కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కమ్యునిస్టులు ఏపక్షాన ఉంటే ఆపార్టీయే గెలుస్తుందని చెప్పారు. జిల్లాలో పదికి పది సీట్లు బిఆర్ఎస్, కమ్యునిస్టు పార్టీలు గెలవాలని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసిఆర్ బిజేపికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. మునుగోడులో బిజేపిని ఓడించేందుకు సిపిఎం, సిపిఐ పార్టీలు టిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామని చెప్పారు. మునుగోడు విజయం ఎర్రజండాలదేనని ఆయన అన్నారు. జిల్లాలో ఎవ్వరికి ఏసీటు వచ్చినా కల్సి పని చేయడానికి సిద్దంగా ఉన్నామని ఆయన చెప్పారు. ఎక్కడా పొత్తులలో సీట్ల విషయం రాలేదుకానీ, పాలేరుతో పాటు అనేక సెగ్మెంట్‌లు ప్రాధాన్యంగా పెట్టుకున్నామని ఆయన చెప్పారు. తెలంగాణలో బిజేపికి అధికారం వస్తే ఏఒక్కరికి స్వేచ్ఛ ఉండదని, ప్రజలకు ఇబ్బంది లేనంత వరకు బిఆర్ఎస్‌తో కల్సి పని చేస్తామని, ప్రజల హక్కులకు భంగం కలిగితే వ్యతిరేకంగా పని చేస్తామని ఆయన చెప్పారు. ప్రశ్నాపత్రాల లీకేజికి పాల్పడిన వారెంతటి వారైనా తప్పక చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వంను రద్దు చేయడం దుర్మార్గమైన చర్యఅని, భవిష్యత్‌లో రాహుల్ గాంధీ తనకు పోటీ వస్తాడనే భయంతో సస్పెండ్ చేయించారని ఆయన అన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకుడు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రశ్నించే వారి పట్ల బిజేపి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే బిజేపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా నాయకులు బండి రమేష్, గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల నాయకులు రచ్చ నర్సింహరావు, మందడపు మురళీకృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, కట్టెకోల వెంకన్న, సిరికొండ ఉమామహేశ్వరీ, ఎడ్ల తిరుపతిరావు, బెల్లం లక్ష్మీ, రాసాల కనకయ్య, మారుతి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్ట్‌లకు ఓట్లు వేసే రోజులు పోయాయి : కందాళ ఉపేందర్‌రెడ్డి

**- పాలేరులో నేనే పోటీ చేస్తా**
**- పాలేరు నియోజకవర్గ ప్రజల దీవెనలు నాకే ఉంటాయి**
**- బీఆర్ఎస్‌తో పోటీకి ఎవరు లేరు.. వార్ వన్‌సైడే**

**తిరుమలాయపాలెం / కూసుమంచి, మార్చి 25 ప్రభాతవార్త:** కమ్యూనిస్ట్‌లకు ఓట్లు వేసే రోజులు పోయాయని, వారికి ఓట్లు అడిగే అర్హత లేదని, ప్రజలు కమ్యూనిస్ట్‌లను నమ్మట్లేదని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన చర్చి పాస్టర్ల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిస్ట్ సోదరులు ప్రజా చైతన్య యాత్ర చేపట్టి పాలేరు నియోజకవర్గంలో మేమే పోటీ చేస్తున్నామని ప్రచారం జరగడం విడ్డూరంగా ఉందన్నారు. వ్యక్తిగతంగా ఎవరిని మనస్సు నొప్పించలేదని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు సీటును కమ్యూనిస్ట్‌లు కోరుతున్నట్లు ప్రకటించడం మంచిదేనని, ఆవేశపడడంలో తప్పులేదని, కానీ పాలేరులో తాను పోటీ చేయడం ఖాయమని, ప్రజల ఆశీస్సులతో మళ్ళీ విజయం సాధిస్తానని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన వార్‌వన్ సైడే అవుతుందని, పాలేరు నియోజకవర్గంలో ఏ కుటుంబంలో ఆపద వచ్చినా వెన్నంటి ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు అనునిత్యం పోరాడుతున్నానని తెలిపారు. అందరికీ మంచి చేస్తానని నమ్మకం ఉంటే మళ్ళీ తనకు ఓట్లు వేసి గెలిపించాలని, ప్రజలు ఎంతో నిబద్ధతతో ఉన్నారని వచ్చే ఎన్నికల్లో విజయం వందశాతం విజయం సాధిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన ప్రజా చైతన్య యాత్రలో కమ్యూనిస్ట్‌లకు సంఘీభావం తెలిపిన కందాళ ఎంతో ఆత్మీయంగా మాట్లాడి తెల్లారే సరికి కమ్యూనిస్ట్‌లపై సంచలన వ్యాఖ్యలు చేయడం జిల్లావ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసీఫ్ పాషా, పాలేరు నియోజకవర్గ పాస్టర్లు పాల్గొన్నారు.

# ముగిసిన కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థుల ఉచిత శిక్షణా తరగతులు

**- ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ వినీత్**

**కొత్తగూడెం క్రైం, మార్చి 25 – ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్‌శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయ డానికి విడుదల చేసిన నోటిఫికేషన్ ఆధారంగా జిల్లాలో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షల కోసం పోలీస్‌శాఖ తరపున కొత్త గూడెంలోని ఐఎంఎ ఫంక్షన్ హాల్‌లో ఉచితంగా శిక్షనా తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది. గత రెండు నెలలుగా శ్రీమేధ స్టడీ సర్కిల్ అధ్యాపక బృందంతో అభ్యర్థులకు ఈ శిక్షనా తరగతులను ఏర్పాటు చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వినీత్ పాల్గొని మాట్లా డుతూ... పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవ చేయడం గొప్ప వరం అని అన్నారు. అన్ని దశలను దాటుకొని మెయిన్స్ పరీక్ష వరకు అర్మత పొందిన ప్రతీ ఒక్కరూ ఉదోనయగం సాధించాలని ఆకాంక్షించారు. ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమ్స్, శారీరక దారుఢ్య పరీక్షలు ముగిశాక ఎక్కడా లేని విధంగా మెయిన్స్ ఎగ్జామ్ కోసం ప్రప్రథమంగా జిల్లాలోని అభ్యర్థుల కో సం ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రతీ ఒక్కరు కూడా ఉద్యోగం సాధించి జిల్లా పోలీస్‌శాఖలో పనిచేయడానికి వస్తే చాలా సంతోషంగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న వంద మంది అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఉచిత శిక్షనా తరగతులను అందించడానికి ముందుకు వచ్చిన శ్రీమేధ స్టడీ సర్కిల్ చైర్మన్ శివప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా నిరంతరం ఈ ఉచిత శిక్షనా తరగతులను నిర్వహణలో అభ్యర్థులకు అన్ని రకాల వసతి సౌకర్యాలను ఏర్పాటు చేసిన ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, ఆర్ఐ నాగేశ్వరరావులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, డీఎస్పీ రెహమాన్, శ్రీమేధ శివప్రసాద్, ఆర్ఐలు కామరాజు, సుధాకర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.